మాట్లాడుతున్న గఫూర్

కార్మిక రాజ్య స్థాపన సిఐటియు లక్ష్యం

రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎంఎ.గఫూర్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కార్మిక రాజ్యస్థాపనే లక్ష్యంగా సిఐటియు ఆవిర్భవించిందని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంఎ. గఫూర్ అన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్. రాధాకృష్ణ అధ్యక్షతన శనివారం కార్మిక కర్షక భవన్‌లో సిఐటియు జిల్లా నిర్మాణ వర్క్ షాప్ ప్రారంభ సమావేశంలో ఎంఎ.గఫూర్ మాట్లాడారు. దోపిడీ లేని సమాజాన్ని ఏర్పాటు చేయడం కోసమే సిఐటియు ఏర్పడిందన్నారు. కార్మికులు ఉద్యోగులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, పాలకులు కార్మికులను కట్టు బానిసలుగా చేసే ప్రయత్నాలు కొనసాగిస్తున్నారని విమర్శించారు. పాలకులకు బుద్ధి చెప్పాలంటే సమాజంలో ఉండే కార్మికుల మొత్తాన్ని ఒక వర్గంగా ఏర్పాటు చేసినప్పుడు మాత్రమే అది సాధ్యమవుతుందని అన్నారు. కార్మికులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను నాయకులు నిరంతరం అధ్యయనం చేయాలని అన్నారు. వారు ఎదుర్కొనే సమస్యలతో పాటు నివాస ప్రాంతాల్లో వాళ్ళు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా అధ్యయనం చేసి వారిని సమీకరించి సంఘటిత పరిచి పాలకుల దౌర్జన్యాలకు నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా పోరాటాలు చేసినప్పుడే సిఐటియు లక్ష్యం నెరవేరుతుందని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.రామాంజనేయులు అధ్యక్షతన నిర్మాణ వర్క్ షాప్ నిర్వహించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. అంజిబాబు సిఐటియు జిల్లా నాయకులు పి.నిర్మల, పి.ఈరన్న, రామాంజనేయులు, సి హెచ్.సాయిబాబా, కె.ప్రభాకర్, జె.నాగేశ్వరరావు, పి.నాగరాజు, ఎస్.ఉమాదేవి, విజయ్, మహమ్మద్ రఫీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లక్ష్యాలను ఎంచుకొని ముందుకు సాగాలి

- సెయింట్ వ్యవస్థాపకులు , చైర్మన్ డాక్టర్ బిఆర్ మోహన్ రెడ్డి - ఘనంగా త్రిపుల్ ఐటిడిఎం స్నాతకోత్సవం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

విద్యార్థులు తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకునేందుకు తమ లక్ష్యాలను ఎంచుకుని ముందుకు సాగాలని సెయింట్ వ్యవస్థాపకులు , చైర్మన్ డాక్టర్ బిఆర్ మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం కర్నూలు నగర శివారులోని జగన్నాథగట్టులో ఉన్న ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డిజైన్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ (త్రిబుల్ ఐటిడిఎం 5వశతకోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డాక్టర్ బిఆర్.మోహన్ రెడ్డి పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి సందేశాన్ని ఇచ్చారు. దేశ అభివృద్ధికి నూతన ఇండస్ట్రీ 4.0 ఎదుగుదలకి భావితరాలే మేలు రాయి అని విద్యార్థులను ప్రోత్సహించారు. ఐఐటిడిఎంను స్థాపించిన 9 సంవత్సరాల సమయంలోనే ఎంతగానో అభివృద్ధి చెందిందన్నారు. సమాచార సాంకేతిక రంగాలలోనే కాకుండా డిజైన్ , మ్యానుఫ్యాక్చరింగ్ రంగాల్లోనూ అందరికంటే ముందడుగు వేయడం గర్వపడే విషయమన్నారు. ఇంత తక్కువ సమయంలోనే జాతీయస్థాయిలో ఈ విద్యా సంస్థకు ఉత్తమ గుర్తింపు రావడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ విద్యా సంస్థ మరింత అభివృద్ధి చెంది ఉత్తమ విద్యార్థులను తీర్చిదిద్దాలని ఆయన అధ్యాపకులను కోరారు. విద్యా సంస్థ చైర్మన్ ఎ. రంగనాథ్ మాట్లాడుతూ అతి తక్కువ కాలంలోనే ఈ విద్యా సంస్థ ప్రశంసలు అందుకోవడం అభినందనీయమన్నారు. ఇప్పటికే విద్యాసంస్థలో విద్యార్థులకు అవసరమైన తరగతి గదులు హాస్టల్ వసతి ఇండోర్ స్టేడియం వంటి నిర్మాణాలు పూర్తి చేశామన్నారు. రాబోయే రోజుల్లో మరింత నాణ్యమైన విద్యను అందించేందుకుతగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. డైరెక్టర్, ప్రొఫెసర్ డివిఎల్ ఎన్.సోమయాజులు, 2022-2023 విద్యా సంవత్సరానికి డిజైన్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ రంగంలో ఇన్స్టిట్యూట్ ప్రగతిని వివరించారు. కోర్సులు , పాఠ్యాంశాలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటాసైన్స్, మెషిన్ లెర్నింగ్, ఐఒటి క్వాంటం కంప్యూటింగ్, డిజైన్ , మాన్యుఫ్యాక్చరింగ్ తదితర ఇంజనీరింగ్ సైన్స్‌లో సంబంధిత పరిజ్ఞానాన్ని ప్రోత్సహిస్తాయన్నారు. ఇన్స్టిట్యూట్ వివిధ కోర్సులలో ఈ సంవత్సరం ఉత్తీర్ణులైన 117 మంది బి.టెక్ , ఒక ఎంటెక్. విద్యార్థులందరికీ ఈ స్నాతకోత్సవంలో డిగ్రీలు ప్రదానం చేశారు. బిటెక్ సిఎస్ఇ, ఇసిఇ, మెకానికల్ బ్రాంచ్‌లలో టాపర్స్‌గా నిలిచిన కె.సాయి,దీపిక, లహరి, ఎస్.ప్రవళిక, హర్ష తేజ విద్యార్థులకు బంగారు పతకాలు అన్నీ విభాగాలలో ఓవరాల్ టాపర్‌గా నిలిచిన విద్యార్థిని కె.సాయి దీపిక లహరికి కూడా బంగారు పతకం అందజేసారు. సిఎస్ఇ డిపార్ట్‌మెంట్‌లో అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థిని కె. సాయి, దీపిక, లహరికి దుర్వాసుల మాణిక్యాంబ స్మారక బంగారు పతకం బహూకరించారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థ రిజిస్ట్రార్‌తో పాటు టీచింగ్ ఫ్యాకల్టీ నాన్‌టీచింగ్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

పట్టాలు అందుకున్న విద్యార్థులు..
ఇన్‌సెట్లో గోల్డ్ మెడల్ అందిస్తున్న అతిథులు

వివి ప్యాట్స్‌ను పరిశీలించిన కలెక్టర్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఓటర్ వెరిఫికేషన్‌పాట్స్ (వివిప్యాట్)ను కలెక్టరేట్ ప్రాంగణంలోని ఇవిఎం గోడౌన్స్‌లో పకడ్బందీగా భద్రపరచాలని జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ డాక్టర్ జి.సృజన సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కర్నూలు కలెక్టరేట్‌లోని ఇవిఎం గోడౌన్స్‌ను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన, పరిశీలించారు. కలెక్టర్ డాక్టర్ జి.సృజన మాట్లాడుతూ వివి ప్యాట్స్‌ను పరిశీలించామన్నారు. ఇవిఎంలు కూడా ఈనెల 30 నాటికి జిల్లాకు చేరుతాయని అన్నారు. అక్టోబర్ 20 నుంచి ఇవిఎం ఫస్ట్ లెవెల్ చెకప్ చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఇవిఎం గోడౌన్ ను శుభ్రం చేయించి, వైట్ వాష్ వేయించి తగిన లైటింగ్‌ను కూడా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ మురళిని ఆదేశించారు. వచ్చిన ఓటింగ్ యంత్రాలను పకడ్బందీగా భద్రపరచాలని, సంబంధిత అధికారుల ను ఆదేశించారు. ఈవీఎంల ఎఫ్ఎల్‌సి (ఫస్ట్ లెవెల్ చెకప్) నోడల్ అధికారి, డిపిఒ నాగరాజు నాయుడు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ మురళి పాల్గొన్నారు.

క్లాప్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

- 3వ రోజు క్లాప్ ఆటోలు బంద్, ధర్నా

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ క్లాప్ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని 3వ రోజు శనివారం ఆటోలను నిలిపేసి ధర్నా చేశారు. పెండింగ్ జీతాలు ఇవ్వాలని కోరుతూ సమ్మెలో భాగంగా 3వ రోజు క్లాప్ ఆటోలను బంద్ చేసి సిఐటియు క్లాప్ ఆటో డ్రైవర్ల నాయకులు శ్రీను అధ్యక్షతన పున్నమి గెస్ట్ హౌస్ వెనకాల క్లాప్ ఆటోలు నిలబడు స్థలంలో క్లాప్ ఆటోల డ్రైవర్స్ ధర్నా చేశారు. సిఐటియు ఓల్డ్ సిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ దేశాయ్, మారెళ్ల రామాంజనేయులు (విజయ) మాట్లాడుతూ కష్టపడి పని చేస్తున్న క్లాప్ డ్రైవర్లకు పెండింగ్ జీతాలు ఇవ్వాలన్నారు. ఒక జీతం ఇచ్చి రెడ్డి ఏజెన్సీ వారు పెండింగు జీతాలు పూర్తి ఇవ్వకుండా కార్మికుల కుటుంబాల జీవితాలతో ఆటలాడుతున్నారని విమర్శించారు. పెండింగ్ జీతాలు ఇవ్వక పోగా ప్రభుత్వంతో చేసుకున్న అగ్రిమెంట్ ప్రకారం డ్రైవర్లకు రూ.18,500 ఇఎస్ఐ, పిఎఫ్, వీక్లీ ఆఫ్‌లు ఇవ్వాలన్నారు. పని భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. రెండేళ్లనుంచి క్లాప్ డ్రైవర్ల జీతంలో పిఎఫ్ కట్ చేసి వారి అకౌంట్లో జమ చేయడం లేదని తెలిపారు. అక్రమంగా తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని వాటి కోసం ఉద్యమిస్తున్న కార్మికులపై రెడ్డి ఏజెన్సీ వారు పెండింగ్ జీతాలు అగ్రిమెంట్ అమలు చేయకపోగా పనిచేయాలని వేధిస్తున్నారన్నారు. వైసిపి ప్రభుత్వానికి, మునిసిపల్ అధికారులకు మానవత్వం లేదని నిరూపించుకున్నారని విమర్శించారు. ఇప్పటికైనా వైసిపి ప్రభుత్వ పెద్దలు, మున్సిపల్ కమిషనర్ జోక్యం చేసుకొని క్లాప్ డ్రైవర్స్ కార్మికుల పెండింగ్ జీతాలు ఇప్పించి వారి కుటుంబాలు ఆకలి బాధతో అలమటించకుండా ఆదుకోవాలన్నారు. ధర్నాలో క్లాప్ డ్రైవర్ లందరూ పాల్గొన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న క్లాప్ డ్రైవర్లు

వరాలివ్వని ముఖ్యమంత్రి...

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కర్నూలు, నంద్యాల జిల్లాల్లో పర్యటించారు. తొలుత కర్నూలు జిల్లా కష్ణగిరి మండలం ఆలంకొండ వద్ద 77 చెరువులకు నీటిని నింపే పథకాన్ని స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. అనంతరం నంద్యాల జిల్లా డోన్ లో నిర్వహించిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. ఈ సందర్భంగా ఉమ్మడి కర్నూలు జిల్లాకు సీఎం ఎలాంటి వరాలూ ఇవ్వలేదు. ఎలాంటి హామీలనూ సీఎం తన ప్రసంగంలో ప్రస్తావించలేదు. కేవలం చెరువులకు నీళ్ళు నింపే అంశానికి తన ప్రసంగాన్ని పరిమితం చేశారు. చంద్రబాబు మీద కొన్ని వ్యాఖ్యలు చేశారు. అంతే గానీ జిల్లాకు సంబంధించిన వేదవతి, నగరడొన, జోల్దరాసి వంటి పెండింగ్ ప్రాజెక్టులను ఏమి చేస్తారో ఒక ముక్క కూడా చెప్పలేదు. పోతిరెడ్డిపాడు సామర్థ్యం పెంచుతామని పాత పాటే పాడారు. వివాదాలతో పనులు ఆగిపోయిన రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు సాగుతున్నట్లు చెప్పారు. ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి వేదిక మీద అడిగిన అంశాన్ని కూడా ముఖ్యమంత్రి అసలు పట్టించుకోలేదు. డోన్ లో హార్టికల్చర్ పాలిటెక్నిక్ ఏర్పాటు చేయాలని బుగ్గన తన ప్రసంగంలో పేర్కొన్నారు. దానిపైనా సీఎం ఏ మాత్రమూ స్పందించలేదు. ఉమ్మడి జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి జిల్లా సమస్యలను పట్టించుకోలేదు. దీనిపై ప్రజల నుండి ఆగ్రహం వ్యక్తం అవుతోంది. అలా వచ్చి ఇలా వెళ్లినట్లు ముఖ్యమంత్రి పర్యటన ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

జాడలేని చినుకు...

జిల్లాలో వర్షం జాడ కనిపించడం లేదు. ఖరీఫ్ ప్రారంభంలో కాస్త వర్షాలు పడటంతో రైతులు విత్తనాలను విత్తారు. ఆ తరువాత వరుణుడి జాడ కనిపించడం లేదు. దీంతో జిల్లా వ్యాప్తంగా సాగు చేసిన పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొంది. ఇప్పటికే పలు పంటలు ఎండిపోయాయి. మరో వైపు వర్షాభావం వల్ల కొందరు రైతులు పంటలను సాగు చేసేందుకు ఆసక్తి చూపలేదు. దీంతో జిల్లా వ్యాప్తంగా సాధారణ సాగు కంటే పంటల సాగు తగ్గింది. 71 శాతం మాత్రమే పంటలు సాగయ్యాయి.

జిల్లాలో యూటీఎఫ్ ప్రచార జాతా..

యూటీఎఫ్ గోల్డెన్ జూబ్లీ సందర్భంగా చేపట్టిన ప్రచార జాతా జిల్లాలో సాగింది. అనంతపురం జిల్లా నుండి జిల్లాలోకి ప్రవేశించిన జాతా పత్తికొండ, కోడుమూరు, కర్నూలు మీదుగా సాగింది. అనంతరం జాతా నంద్యాల జిల్లాలోకి ప్రవేశించింది. జాతాలో యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



దళితుల రక్షణ కోసం కదిలిరండి

- కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్‌బాబు

ప్రజాశక్తి-ఆలూరు

దళితుల ఆత్మగౌరవం, ఉపాధి, సంక్షేమం, మౌలిక సదుపాయాల కల్పన, కాటికాపరులు, డప్పు, చర్మకారుల హక్కుల కోసం, రక్షణ కోసం కదిలి రావాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి.ఆనంద్ బాబు, వ్యకాస జిల్లా అధ్యక్షులు బి.వీరశేఖర్ కోరారు. శనివారం 'దళిత రక్షణ యాత్ర'లో భాగంగా ఆలూరుకు జీపు జాతా చేరుకుంది. జీపుజాతాకు స్థానిక కెవిపిఎస్ నాయకులు గోపాల్, రంగనాథ్ స్వాగతం పలికారు. అంబేద్కర్ సర్కిల్‌లో వారు మాట్లాడారు. రాష్ట్రంలో ప్రతి 15 నిమిషాలకోసారి దళితులపై ఎక్కడో ఒకచోట కులవివక్షత, దాడులు, దౌర్జన్యాలు, భూ ఆక్రమణలు, లైంగిక వేధింపులు, అత్యాచారాలు, హత్యలు జరుగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక పోరాటాల తర్వాత వచ్చిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం రోజురోజుకు అపహాస్యం పాలవుతోందని తెలిపారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ, మనువాద సంప్రదాయాలను రుద్ది దళితులను బానిసలుగా మార్చే ప్రయత్నం చేస్తోందని చెప్పారు. దళితులందరూ ఏకమై హక్కుల కోసం, బతుకు భద్రత కోసం ఉద్యమించాలని కోరారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని నీరుగారుస్తూ 41 సిఆర్‌పిసి కింద ఇస్తున్న బేళ్లను రద్దు చేయాలని, కేసులను త్వరగా విచారించేందుకు ఫాస్ట్ ట్రాక్ చట్టాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సహాయాన్ని, పునరావాసాన్ని నిర్ణీత సమయంలో అందించాలని, జస్టిస్ పున్నయ్య సిఫార్సులను అమలు చేయాలని కోరారు. డప్పు, చర్మకారులకు రూ.5 వేల పింఛను పెంచాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. డప్పు, గజ్జలు, డ్రెస్సు, చర్మకార కిట్లు వృత్తిదారులందరికీ ఇవ్వాలని, శ్మశానాల్లో వృత్తిని చేసే కాటికాపరులను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించి భృతి కల్పించాలని కోరారు. ఈనెల 29న చేపట్టే చలో విజయవాడలో వేలాది మంది హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎఐఎడబ్ల్యుయు నాయకులు బాలకృష్ణ, కృష్ణ, కెవిపిఎస్ నాయకులు రమేష్, విజయమ్మ, వీరేష్ పాల్గొన్నారు. **ఆదోని (రూరల్)** పట్టణానికి జీపుజాతా చేరుకుంది. కెవిపిఎస్, వ్యకాస నాయకులు, ఆటో యూనియన్ కార్యకర్తలు స్వాగతం పలికారు. తిమ్మారెడ్డి బస్టాండ్ ఆవరణలో వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు కె.లింగన్న అధ్యక్షతన జరిగిన సభలో ఆనంద్ బాబు, వీరశేఖర్ మాట్లాడారు. పోరాడి సాధించుకున్న ఎస్సీ, ఎస్టీ చట్టాలను నిర్వీర్యం చేసి రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్లను కూడా నిర్వీర్యం చేసిందని విమర్శించారు. వ్యకాస జిల్లా సహాయ కార్యదర్శి బాలకృష్ణ, రామాంజనేయులు, కెవిపిఎస్ జిల్లా నాయకులు కరుణాకర్, విజయమ్మ, కెవిపిఎస్ పట్టణ సీనియర్ నాయకులు విజయ్, పట్టణ అధ్యక్షులు నాగేంద్ర పాల్గొన్నారు. **దేవనకొండ**కు జీపు జాతా వచ్చిన సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అశోక్ అధ్యక్షతన సభ నిర్వహించారు. ఆనంద్ బాబు, వీరశేఖర్ మాట్లాడారు. దళితుల ఆర్థిక ప్రగతి, ఆత్మగౌరవం కోసం రెండెకరాల భూమి ఇవ్వాలని, ప్రయివేట్ రంగంలోనూ, పదోన్నతిలోను రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. కెవిపిఎస్, వ్యకాస జిల్లా నాయకులు కరుణాకర్, రమేష్, విజయమ్మ, సురేంద్ర, మండల ఉపాధ్యక్షులు యూసుఫ్ బాష, మండల అధ్యక్షులు నాగేష్, పాండు, రాయుడు, బలరాముడు, బండ్లయ్య, మహేంద్ర, రాముడు పాల్గొన్నారు. **ఆస్పరి**కి జీపు జాతా చేరుకుంది. వ్యకాస జిల్లా సహాయ కార్యదర్శి బాలకృష్ణ అధ్యక్షత వహించారు. వ్యకాస జిల్లా అధ్యక్షులు వీరశేఖర్, కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు విజయమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి రమేష్, కరుణాకర్, ఆటో యూనియన్ నాయకులు మహనంది పాల్గొన్నారు. కౌతాళం, కోసిగి, పత్తికొండ మండలాల్లో యాత్ర సాగింది.

ఆదోనిలో మాట్లాడుతున్న ఆనంద్‌బాబు

ఇళ్ల నిర్మాణాలను సకాలంలో పూర్తిచేసుకోవాలి : ఎఇ

ప్రజాశక్తి- బెళగల్

జగనన్న కాలనిలో ఇళ్ల నిర్మాణాలను సకాలంలో పూర్తి చేసుకోవాలని హౌసింగ్ ఎఇ సుమంత్ లబ్ధిదారులకు సూచించారు. శనివారం ఇన్ ఛార్జి ఎంపిడిఒ శ్రీని వాసులు, సిబ్బంది రంగన్న, నాగేష్ ల సమక్షంలో కంభదహాల్ జగనన్న కాలనీలో పనులను పరిశీలించారు. ప్రభుత్వ లక్ష్యంసాధించాలని, సకాలంలోబిల్లులు అందజేయాలని పేర్కొన్నారు.

ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న అధికారులు

కర్నూలులో ఆర్‌జెడి విచారణ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ : రాష్ట్ర విద్యాశాఖ అధికారులు వాడ్రేవు చిన్న వీరభద్రుడు , మువ్వా రామలింగం పై ఎస్‌జిటి ఉపాధ్యాయుడు సాయిబాబా హైకోర్టును ఆశ్ర యించారు. కర్నూలులోని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో విద్యాశాఖ ఆర్‌జెడి వెంకట కృష్ణారెడ్డి శనివారం విచారణ చేపట్టారు. ఆర్‌జెడి పలు అంశాలపై విద్యాశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. విలేకరులతో మాట్లాడుతూ హైకోర్టు ఇచ్చిన ఆదేశానుచారం రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కమిషనర్‌కు నివేదికను పంపుతామన్నారు. టీచర్ సాయిబాబాకు పదోన్నతి కల్పించే విషయంపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి నివేదిస్తామన్నారు. డిఇఒ వెంకట రంగారెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ సామ్యూల్ పాల్, కర్నూల్ డిప్యూటీ డి ఇఒ హనుమంతరావు కూడా ఉన్నారు.



టిడిపిలో చేరిన వైసిపి నేతలు

కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన టిజి.భరత్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్ : టిడిపి మైనారిటీ టౌన్ ప్రెసిడెంట్ హమీద్ ఆధ్వర్యంలో 1 వ వార్డుకు చెందిన వైసిపి నేతలు నగరంలోని మౌర్యఇన్‌లో టిజి భరత్ సమక్షంలో పార్టీలో చేరారు. టిజి భరత్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. శనివారం టిడిపిలో చేరిన వారిలో సలీం ఖాన్, మహబూబ్ ఖాన్, షేక్ నాసిర్ అహ్మద్, జావిద్‌ఖాన్, అహ్మద్ ఆలీఖాన్, సైఫ్ ఆలీఖాన్ ఉన్నారు. కర్నూలు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయాలని టిజి.భరత్ అన్నారు. టిజి భరత్ ఆధ్వర్యంలో కర్నూల్లో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో కర్నూలు ఎమ్మెల్యేగా టిజి భరత్‌ను గెలిపించుకుంటామని చెప్పారు. ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి ఇంటింటికి తెలుగుదేశం పార్టీని తీసుకెళ్తామన్నారు. అనంతరం టిజి భరత్ మాట్లాడుతూ ప్రజల్లో తెలుగుదేశం పార్టీకి మద్దతు పెరుగుతోందన్నారు. వైసిపి నేతలు టిడిపిలో చేరడం సంతోషించదగ్గ విషయమన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలవాల్సిన అవసరం ఉందన్నారు.

పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణకు ప్రతిపాదనలు

కలెక్టర్ డాక్టర్ జి.సృజన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ, ఇతర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం 2,184 పోలింగ్ స్టేషన్లు ఉండగా వాటికి అదనంగా 2 కొత్త పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు వచ్చాయన్నారు. 112 పోలింగ్ స్టేషన్లకు లొకేషన్ మార్పుకు 336 పోలింగ్ స్టేషన్లకు పేరు మార్పునకు ప్రతి పాదనలు చేశారని కలెక్టర్ పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ ప్రక్రియ గురించి రాజకీయ పార్టీ ప్రతినిధులకు వివరించారు. పోలింగ్ స్టేషన్ల మార్పునకు సంబంధించి ఏవైనా సూచనలు ఉంటే తెలియ చేయవచ్చని, వాటిని ఇఆర్‌ఒలు పరిశీ లించి తగిన నివేదికలు ఇస్తారని కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూ చించారు. పోలింగ్ స్టేషన్లు సాధ్యమైనంత వరకు ప్రభుత్వ భవనాల్లో ఉండేలా చర్యలు తీసు కోవడం జరుగుతుందన్నారు. పోలింగ్ స్టేషన్లలో ర్యాంప్, టాయిలెట్ విత్ రన్నింగ్ వాటర్, కరెంట్ ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. కుటుంబ సభ్యులందరూ ఒకే పోలింగ్ స్టేషన్‌లో ఓటు వినియోగించుకునేలా చర్యలు తీసు కుంటున్నామని కలెక్టర్ వివరించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి మధు సూదన్‌రావు, సిపిఎం ఓల్డ్ సిటీ కార్యదర్శి రాజశేఖర్, బిఎస్‌పి జిల్లా ఇంఛార్జి జి.అరుణ్‌కుమార్, బిజెపి ప్రతినిధి నరసింహవర్మ, వైసిపి ప్రతినిధి అలీ ఖాన్, టిడిపి జనరల్ సెక్రెటరీ ఎల్‌వి.ప్రసాద్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సుధాకర్‌బాబు, కార్యదర్శి ఎం.రాజశేఖర్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ మురళి పాల్గొన్నారు.

పెండింగ్ ఫార్మ్స్ డిస్పోజ్ చేసేలా చర్యలు : జెసి

ఎండింగ్ ఫార్మ్స్ త్వరితగతిన డిస్పోజ్ చేసేలా చర్యలు చేపట్టాలని పాణ్యం నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి , జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య ఎఇఆర్‌ఒలను ఆదేశించారు. శనివారం జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో పాణ్యం నియోజకవర్గ రాజకీయ పార్టీ ప్రతినిధులతో స్పెషల్ సమ్మరీ రివిజన్-2024పై పాణ్యం నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి నారపురెడ్డి మౌర్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఫార్మ్స్ 6, 7, 8 నందు వచ్చిన క్లెయిమ్స్‌ను కూడా రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలపాలన్నారు. ఎక్కడైనా నూతన పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయాల్సి వస్తే అందుకు తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు.

ఓటర్ల జాబితాలో రెండు శాతం కంటే ఎక్కువ ఆడిషన్స్ చేసిన వాటిని పూర్తిస్థాయిలో పరిశీలించాలన్నారు. ఫార్మ్ 6 పరిశీలనకు సంబంధించి దరఖాస్తుదారుని చిరునామా కోసం ఆధార్ కార్డ్, వయసు నిర్ధారణ కోసం పదవ తరగతి ఉత్తీర్ణత సర్టిఫికెట్‌ను, ఫార్మ్ 7 కు సంబంధించి ఓటర్ చనిపోయి ఉంటే తప్పనిసరిగా మరణ ధృవీకరణ పత్రాన్ని తీసుకోవడంతో పాటు, డెత్ సర్టిఫికెట్ లేకపోతే ఇరుగుపొరుగు వారితో వివరాలు సేకరించి పంచనామా సిద్ధం చేసుకోవాలన్నారు, ఫార్మ్ 8 ద్వారా దరఖాసుదారుడు ఏవైనా మార్పులు చేర్పులు చేసుకోవాలంటే అందుకు తగినవి జత చేయాలన్నారు. సమావేశంలో వైసిపి ప్రతినిధి హనుమంత్ రెడ్డి, సురేష్, కల్లూరు తహశీల్దార్ రమేష్ బాబు, ఓర్వకల్లు తహశీల్దార్ శివ రాముడు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని డయాగ్నస్టిక్ సెంటర్లపై చర్యలు

డిఎంహెచ్‌ఒకు డివైఎఫ్‌ఐ వినతి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుస్తున్న స్కానింగ్ సెంటర్లు, డయాగ్నస్టిక్ సెంటర్లు, ల్యాబ్ లపై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి వై.నగేష్, సహాయ కార్యదర్శి హుస్సేన్ బాషా డిమాండ్ చేశారు. శనివారం డిఎంహెచ్‌ఒ డాక్టర్ బి.రామగుడ్డయ్యకు వారు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ నిర్వహిస్తున్న సెంటర్లలో పిండం అభివృద్ధి, రక్త ప్రసరణ, పార్ట్స్ డెవలప్మెంట్ కు సంబంధించిన విషయాలు తెలుసుకోవాలనే కారణంతో డాక్టర్లందరూ తప్పనిసరిగా మూడు నెలలకు ఒకసారి నగరంలో ప్రధానంగా దివ్య లోటస్, ఓం, ఎస్ఎల్ తదితర స్కానింగ్ సెంటర్స్‌కు రాస్తున్నారు. దీన్ని అదునుగా చూసుకొని స్కానింగ్ సెంటర్లు వారు వసూలు చేయాల్సిన రుసుముకు బోర్డులు ఏర్పాటు చేయడం లేదన్నారు. కంప్యూటర్లలో వైట్ పేపర్ పై జిఎస్‌టి బిల్ కాకుండా మామూలు ప్రింటు ఇచ్చి వారు చేయవలసిన దానికంటే ఎక్కువ వసూలు చేస్తున్నారని తెలిపారు. ముందు ఎంత ఫీజు కట్టాలని పేషెంట్ బంధువులు పేషెంట్లు అడిగితే పరీక్ష చేసే మధ్యలో అవసరం అయితే మరిన్ని టెస్టులు చేయాల్సి వస్తుందన్నారు. టెస్టు అయిపోయాక ఎంత కట్టాలి అనేది చెబుతామని, ముందు అడ్వాన్స్ కట్టండని అంటున్నారు. ఈ స్కానింగ్ సెంటర్లలో క్వాలిఫైడ్ టెక్నీషియన్స్ కాకుండా వారి దగ్గర శిక్షణ పొందిన వారితోనే ఎక్కువగా నడి పిస్తున్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు కూడా చేస్తున్నారని, గుట్టు చప్పుడు కాకుండా ఫలితాలను వారి ఏజెంట్ల ద్వారా తెలియజేస్తున్నారన్నారు. దీని ఫలితంగా భ్రూణ హత్యలు జరగడం, స్కానింగ్ పరీక్షలో మెడికల్ ప్రాక్టీషనర్ సర్టిఫికెట్ లేకుండా అన్ క్వాలిఫైడ్ టెక్నీషియన్లు చేయడం రిజల్ట్ సక్రమంగా రావడం లేదని అన్నారు. వీటితోపాటు ఎంఆర్ఐ, సిటీ బ్రెయిన్, సిటీ స్కాన్, ఇసిజి టెస్టులకు కూడా భారీగా ఫీజులు దండుకుంటున్నాయని తెలిపారు. స్కానింగ్ సెంటర్ల నిర్వహణపై ప్రభుత్వం గైడ్ లైన్స్‌ను ఫాలో అవని స్కానింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని డయాగ్నోస్టిక్ సెంటర్లు, మెడికల్ ల్యాబ్‌లు ప్రభుత్వ అనుమతులు లేకుండా కొన్ని నడుస్తున్నా యన్నారు. అనుమతులను రెన్యువల్ చేసుకోకుండా నడుస్తున్నా యన్నారు. ప్రభుత్వ నిబంధనలను పాటించని ప్రయివేట్ కార్పోరేట్ డయాగ్నోస్టిక్స్ సెంటర్లు, స్కానింగ్ సెంటర్లు మెడికల్ ల్యాబ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మైపర్ ఆవరణలో మొక్కలు నాటుతున్న ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారులు

మైపర్‌లో ఘనంగా ఎన్ఎస్ఎస్ డే సెలబ్రేషన్స్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు నగరంలోని మదర్ తెరిసా ఫార్మసీ కళాశాలలో ఘనంగా ఎన్ఎస్ఎస్ డే సెలబ్రేషన్ జరిగాయి. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్తులు మొక్కలు నాటారు. ఈ మొత్తం కార్యక్రమం మైపర్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో మైపర్ ఫార్మసీ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వల్ల సొసైటీకి సేవ చేయడం యూనిట్ ఉద్దేశ్యమన్నారు. సొసైటీకి ఉపయోగకరమైన కార్యక్రమాలు భవిష్యత్తులో చాలా చేస్తామన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జయ రవికుమార్‌రెడ్డి , వైస్ ప్రిన్సిపల్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ కాసర్ల సురేష్ , అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టమోటాకు గిట్టుబాటు ధర కల్పించాలి

ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

ప్రజాశక్తి-పత్తికొండ

రైతులు పండించిన టమోటాకు గిట్టుబాటు ధర కల్పించాలని, టమోటాను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు రంగారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు పత్తికొండ టమోటా మార్కెట్ సందర్శించి రైతులతో మాట్లాడారు. రోజురోజుకు టమోటా ధరలు పతనం కావడంతో రైతులు ఉండిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు నెలల క్రితం రూ.200 ఉన్నప్పుడు ప్రభుత్వమే కొనుగోలు చేసి ప్రజలకు సబ్సిడీతో టమోటాలను పంపిణీ చేసిందని గుర్తు చేశారు. టమోటా ధరలు పతనమైనప్పుడు కూడా ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. టమోటాను కిలో రూ.2 ధరతో వ్యాపారస్తులు కొనుగోలు చేయడం వల్ల రైతులు పంట సాగు చేయడానికి పెట్టిన పెట్టుబడులు కూడా రావన్నారు. జూన్ 1న పత్తికొండలో టమోటా ప్రాసెసింగ్ యూనిట్‌ను చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదే శాలను అధికారులు పట్టించు కోవడం లేదన్నారు. ధరల స్థిరీ కరణ ఏర్పాటు చేసి నేరుగా రైతుల నుంచి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలతో కూడి ఉన్న వినతి పత్రాన్ని మా ర్కెట్ అధికారికి అందజేశారు. రైతు సంఘం అధ్యక్షులు రాము డు, కార్య దర్శి సిద్దయ్య గౌడ్, వ్యవ సాయ కార్మిక సంఘం అధ్యక్షులు దస్తగిరి, కార్యదర్శి సురేంద్ర, ఆవాజ్ కార్యదర్శి తాజ్ మహమ్మద్, రైతులు బసవన్న, గోవిందు, శీను పాల్గొన్నారు.



అధికారికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

బాబు అరెస్టుతో ఆగిన మరో గుండె

- నివాళులర్పించిన బీవీ

ప్రజాశక్తి - నందవరం

నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీవీ

టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును తట్టుకోలేక మండలంలోని ముగతి గ్రామానికి చెందిన మసిపోగు నాగరాజు (42) శనివారం మృతి చెందారు. చంద్రబాబును అరెస్టు చేసిన నాటి నుంచి మనస్తాపంతో ఉండేవారని, ఏమైందో ఏమో ఛాతిలో నొప్పి ఉందని చెప్పడంతో ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలపడంతో మృతదేహాన్ని ఇంటికి తీసుకొచ్చామని కుటుంబ సభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వర రెడ్డి, మాజీ జడ్‌పిటిసి ముగతి ఈరన్న గౌడ్‌లు నాగరాజు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడు కుటుంబాన్ని ఓదార్చారు. ఈ సందర్భంగా బీవీ మాట్లాడారు. చంద్రబాబు అరెస్టుతో చాలామంది కార్యకర్తలు మృతి చెందడం బాధాకరమని, మృతి చెందిన కార్యకర్తల కుటుంబాలకు ఓదార్పునిస్తూ అండగా ఉంటామని తెలిపారు. టిడిపి నాయకులు కాసీం వలీ, చిన్న రాముడు, గోపాల్, దావీదు, భార్గవ్ యాదవ్, కొండారెడ్డి, గిర్ని అంజినయ్య పాల్గొన్నారు. అలాగే కేంద్ర మాజీ మంత్రి కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి తరపున నాయకులు ముగతి వీరారెడ్డి, కదిరికోట ఆదెన్న, వక్ఫ్ బోర్డు జిల్లా మాజీ డైరెక్టర్ జి.అల్తాఫ్, రాష్ట్ర ఉప్పర (సగర) ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ ఉప్పర ఆంజనేయులు, టిడిపి కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గ కురువ సాధికార కమిటీ సభ్యులు అడ్వకేట్ కెటి.మల్లికార్జున, ఆత్మ మండల మాజీ చైర్మన్ కందనాతి శ్రీనివాసులు, మైనార్టీ నాయకులు ఆఫ్గాన్ వలీ బాషలు పాల్గొన్నారు.

ఇలాంటి వారా..! వైద్య సేవలు అందించేది..?

- నిద్రావస్థలో ప్రభుత్వ వైద్యాధికారి - ఇలా ఉంటే రోగులకు వైద్య సేవలు ఎలా

ప్రజాశక్తి - చిప్పగిరి

నిద్రలో ఉన్న వైద్యాధికారి పార్వతమ్మ

సమాజంలో అన్ని సేవల కన్నా వైద్య సేవలు మిన్న.. పేదలు, సామాన్యులను అనారోగ్యాల నుంచి కాపాడేందుకు వైద్యసేవలను ప్రభుత్వం ముమ్మరం చేసింది. చిప్పగిరిలోని ప్రభుత్వాస్పత్రిలో వైద్యులు వైద్య సేవలు మరిచి డాక్టర్ సీటులో కూర్చుని నిద్రపోతున్న వైనం వెలుగులోకి వచ్చింది. డాక్టర్ పార్వతమ్మ వైద్య సేవలు మరిచి ప్రభుత్వాస్పత్రి వైద్యాధికారి కుర్చీలో నిద్రపోతుంటే రోగులకు సేవలు ఏ విధంగా అందుతాయని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. చిప్పగిరి మండలం ప్రభుత్వాస్పత్రిలో ఇద్దరు వైద్యులను ప్రభుత్వం నియమించింది. వీరితో పాటు సిబ్బందిని కూడా నియమించింది. చిప్పగిరి మండలంలో 13 పంచాయతీలు, 16 గ్రామాలు ఉన్నాయి. మారుమూల గ్రామాల్లో జ్వరం వచ్చినా, ప్రజలకు ఏ రోగం వచ్చినా చిప్పగిరి ప్రభుత్వాస్పత్రిని ఆశ్రయిస్తారు. ప్రయివేట్ ఆస్పత్రులకు వెళ్లాలంటే అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణానికి 30 కిలోమీటర్ల దూరం వెళ్లాల్సి ఉంటుంది. రాత్రి సమయంలో గర్భిణులు, ప్రమాద కేసులు ప్రభుత్వ వైద్యశాలను చేరుకొని చికిత్సలు పొందుతారు. శనివారం చిప్పగిరి వైద్యాధికారి డాక్టర్ పార్వతమ్మ విధుల్లో ఉంటూ నిద్రపోతుండడంతో ఆస్పత్రికి వచ్చిన పలువురు రోగులు ఆశ్చర్యానికి గురయ్యారు. కొందరు రోగులు మాట్లాడుతూ... ప్రభుత్వ సేవల్లో భాగంగా జిల్లా అధికారులు చేసే కృషిని, కింది స్థాయి వైద్యాధికారులు నీరుగారుస్తున్నారని తెలిపారు. జిల్లా అధికారులు చిప్పగిరి ప్రభుత్వాస్పత్రిలో విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న డాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు అబ్దుల్ రోఫ్

ప్రజాశక్తి-ఆలూరు

ఆలూరులోని బాలుర ఉన్నత పాఠశాల-1 విద్యార్థి అబ్దుల్ రోఫ్ రాష్ట్రస్థాయి సూపర్ సెవెన్ క్రికెట్ జట్టుకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వరప్రసాద్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడారు. మద్దికెర మండలంలో జరిగిన సూపర్ సెవెన్ క్రికెట్ ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈనెల 24 నుంచి 27 వరకు కడపలో జరిగే రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో అబ్దుల్ రోఫ్ పాల్గొంటున్నట్లు చెప్పారు. అబ్దుల్ రోఫ్‌ను ప్రధానోపాధ్యాయులు వరప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

కరువు సహాయక చర్యలు చేపట్టాలి

మంత్రాలయం : మంత్రాలయం మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించి కరువు సహాయక చర్యలు చేపట్టాలని కెవిపిఎస్ నాయకులు వీరేష్ డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని సూగూరు గ్రామ సచివాలయంలో మహిళా కానిస్టేబుల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం, పంటల బీమా చెల్లించాలని, సాగు కోసం తీసుకున్న రుణాలను మాఫీ చేయాలని కోరారు. రైతులు జి.నాగరాజు, జి.జయన్న పాల్గొన్నారు.

అనారోగ్యంతో టిడిపి కార్యకర్త మృతి

గోనెగండ్ల : గోనెగండ్లలోని ఎస్సీ కాలనీకి చెందిన టిడిపి కార్యకర్త గుడిసె నాగరాజు శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న టిడిపి మండల నాయకులు నాగరాజు స్వగృహానికి చేరుకుని మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుని సోదరునికి ఆర్థిక సాయం అందజేశారు. టిడిపి మండల కన్వీనర్ నజీర్ సాహెబ్, మాజీ సర్పంచి రహమతుల్లా, ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య నాయుడు, టౌన్ ప్రెసిడెంట్ రమేష్ నాయుడు, అడ్వకేట్ పూజారి చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, అచ్చుగట్ల ఫక్రుద్దీన్, మదీనా, మారేష్ పాల్గొన్నారు.

'ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలి'

మంత్రాలయం : ప్రభుత్వం నుంచి మంజూరైన ఇళ్లను లబ్ధిదారులకు తెలిపి త్వరగా పూర్తి చేయాలని ఎంపిడిఒ మణిమంజరి, హౌసింగ్ డిఇ లాల్ కృష్ణయ్య ఆదేశించారు. శనివారం ఇళ్ల నిర్మాణాల పురోగతిపై ఆ శాఖాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నవంబర్ చివరి వారంలోపు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని, తగిన ఏర్పాట్లు వేగవంతం చేయాలని సూచించారు. ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని, లేకపోతే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పంచాయతీ రాజ్ ఎఇ నరసింహులు పాల్గొన్నారు.

తీర్పుల రిజర్వులతో కాలయాపన

- టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ తిక్కారెడ్డి, అశోక్ రెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినా, సరైన సాక్ష్యాధారాలు లేనందున జడ్జీలు తీర్పును రిజర్వ్‌లో ఉంచడం కాలయాపన చేయడమేనని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి, నాయకులు అశోక్ రెడ్డి తెలిపారు. శనివారం రాఘవేంద్ర సర్కిల్‌లో తిక్కారెడ్డి ఆధ్వర్యంలో 12వ రోజు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. కౌతాళం మండలం క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జీలు కుర్చున్నారు. ముందుగా మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చంద్రబాబుపై ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, టిడిపి నాయకులు, కార్యకర్తలు బయపడే ప్రసక్తే లేదన్నారు. చంద్రబాబు కడిగిన ఆణిముత్యంలా బయటికొస్తారని తెలిపారు. రాఘవేంద్ర స్వామి దర్శనానికి వచ్చిన అమరావతి ప్రాంత తుళ్లూరుకు చెందిన రైతులు మద్దతు తెలిపారు. క్లస్టర్ ఇన్‌ఛార్జీలు అడివప్ప గౌడ్, వెంకటపతి రాజు, కోట్రేష్ గౌడ్, వెంకటరెడ్డి, రమేష్ గౌడ్, కురుగోడు, టిప్పు సుల్తాన్, కార్తికి చంద్ర, సిద్ధు, గోపాల్ నాయక్, ఉమేష్, మంజునాథ్ ధని, గొట్టయ్య, కావలి ఈరప్ప, దుద్ది ఉసేని, హాల్వి ఉసేని, మల్లప్పగౌడు, మునన్న గౌడ్, దేవన్న గౌడ్, రంగస్వామి, రహ్మాన్, తిరుమల రెడ్డి, గురుస్వామి, ఆదెప్ప, సోము, రమేష్, డేవిడ్ దీక్షల్లో కూర్చున్నారు. తిక్కారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తెలుగు యువత జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి పన్నగ నాగశయన స్వామి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. సంఘీభావంగా దూదేకుల సంఘం రాష్ట్ర గౌరవ సలహాదారులు సాయిబాబా, మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి ఉమర్ సాబ్, బీసీ సీనియర్ నాయకులు వక్రాని వెంకటేశ్వర్లు, నాడిగేని అయ్యన్న, బీసీ సెల్ అధ్యక్షులు మాధవరం అమర్‌నాథ్ రెడ్డి, తెలుగు యువత కోసిగి మండల అధ్యక్షులు నాడిగేని మహదేవ్, చిన్నభూంపల్లి మాజీ సర్పంచి నరసింహులు, చిలకలడోణ హనుమంతు, అశోక రెడ్డి, తెలుగు యువత జిల్లా మీడియా కోఆర్డినేటర్ విజయ రామిరెడ్డి, పవన్ కుమార్, సూగూరు భాస్కర్ రెడ్డి, బెళగల్ గుండేష్, ఉసేని, ఎస్సీ సెల్ నాయకులు మారెప్ప, ఏబు, జోజి, ఐ టిడిపి సల్మాన్ రాజు, నీలకంఠ, చిదానంద, వీరేష్ పాల్గొన్నారు. అంతకుముందు తిక్కారెడ్డి ఆధ్వర్యంలో మోకాళ్లపై నిలబడి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు వెంకటపతి రాజు, అడివప్పగౌడ్ మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో టిడిపిని గెలిపించి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేస్తామని, తిక్కారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి, పార్టీ పరిశీలకులు శివబాల పాల్గొన్నారు. **ఆలూరు**లో మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఇన్‌ఛార్జీ కోట్ల సుజాతమ్మ ఆధ్వర్యంలో 13వ రోజు సామూహిక నిరాహార దీక్షలు చేపట్టారు. టిడిపి మండల కన్వీనర్ అశోక్ యాదవ్ అధ్యక్షత వహించారు. టిడిపి యాదవ సంఘం నాయకులు కళ్లకు గంతలు కట్టుకుని మోకాళ్లపై నిలబడి అర్ధనగ్నంగా నిరసన తెలిపారు. టిడిపి రాష్ట్ర నాయకులు నారాయణ రెడ్డి, నారాయణ, రామనాథ్ యాదవ్, మాజీ ఎంపిపిలు సన్నప్ప, కృష్ణ యాదవ్, జిల్లా నాయకులు భాస్కర్, నాగరాజు, కొమ్ము రామాంజి, తిమ్మారెడ్డి యాదవ్, ఆంజనేయ్య, ఈరప్ప, రాము యాదవ్, సోమన్న, జలంధర్, ఐకాంత్, మాజీ సర్పంచి రంగస్వామి, గూళ్యం రామాంజినేయులు, దేవేంద్రప్ప, కుపేంద్ర, అరికేర ఆంజనేయులు పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు**లోని సోమప్ప సర్కిల్‌లో నిరాహార దీక్షలు చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయ నాగేశ్వర్ రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు శ్రీరాములు మాట్లాడారు. టిడిపి నాయకులు సుందర్ రాజు, కొండయ్య చౌదరి, రామదాసు గౌడ్, దయాసాగర్, రామకృష్ణ నాయుడు, మల్లికార్జున, మిఠాయి నరసింహులు, దేవిబెట్ట సోమేష్ రెడ్డి, రంగస్వామి గౌడ్, మధుబాబు, తురేగల్ నజీర్ అహ్మద్, హుసేన్ పీర, మునీర్ కాసీమ్ వలీ, డీలర్ ఈరన్న, దాదా వలీ, దేవేంద్ర, శ్రీకాంత్, బోయ రంగన్న, దామా నరసింహులు, మాబు, టీ స్టాల్ చంద్రన్న, కొండన్న గౌడ్, అంజి, శంకర్ గౌడ్, కటారి రాజేంద్ర, ఈశ్వర్, వడ్డే కృష్ణ, జయన్న, నాగేష్ ఆచారి, శిల్పి భాస్కర్, బనవాసి నరసింహులు, డ్రైవర్ ఈరన్న పాల్గొన్నారు. **ఆదోని**లోని ఎన్‌టిఆర్ సర్కిల్ వద్ద టిడిపి ఆధ్వర్యంలో నుదుటిపై తిలకం దిద్దుకొని, గోవింద నామస్మరణ చేస్తూ నిరసన చేపట్టారు. టిడిపి ఇన్‌ఛార్జీ మీనాక్షి నాయుడు మాట్లాడారు. స్వకుళ సాలె సోదరులు సాకరే గోపాలకృష్ణ, సాకరే ఈరన్న, సాకరే లక్ష్మన్న, సాకరే నాగరాజు, పిఎస్.మహిపాల్, ఆర్.శివకుమార్, యువరాజ్, సర్దే హరికృష్ణ ఆదోనిలోని ఎన్‌టిఆర్ విగ్రహం దగ్గర సంఘీభావంగా రిలే నిరాహార దీక్షలు కూర్చున్నారు. టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు, కర్నూలు జిల్లా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి భూపాల్ చౌదరి, టిడిపి నాయకులు సాకరే మారుతి, గిడ్డు శంకర్, బుద్ధారెడ్డి, మారుతి నాయుడు, నెట్టేకల్, ఈరన్న, దొడ్డనగేరి శివప్ప, చాగి మల్లికార్జున, ఆరెకల్ రామకృష్ణ, రంగస్వామి నాయుడు, బసాపురం రామస్వామి, బసాపురం వెంకటేష్, కృష్ణారెడ్డి, మాబాష ఉన్నారు. అలాగే ఆదోనిలోని అంబేద్కర్ విగ్రహం ముందు నల్లకండువా ధరించి 10వ రోజూ దీక్షలకు కూర్చున్నారు. టిడిపి సీనియర్ నాయకులు, వ్యవసాయ మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ మదిరే భాస్కర్ రెడ్డి, మాన్వి దేవేంద్రప్ప, సౌదీ రావుఫ్ మాట్లాడారు. రాష్ట్రానికి పట్టిన శని అంతమయ్యే రోజులు దగ్గర్లోనే ఉందన్నారు. టిడిపి నాయకులు సాంబగల్ ఫక్రుద్దీన్, సోమశేఖర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు రామచంద్ర, మల్లికార్జున, శ్రీనివాసులు, మల్లేశ్వరప్ప, మద్దికెర రామకృష్ణ, మైనార్టీ నాయకులు ఎమ్‌డి.హుస్సేన్, నారాయణపురం షాషావలీ, కారుమంచి, ఇస్మాయిల్ బాష, సలకలకొండ శీను, రామకృష్ణ, గోవింద, నాగరాజు, తిమ్మప్ప, శేకన్న, వీరేష్ పాల్గొన్నారు.

మంత్రాలయంలో మాట్లాడుతున్న తిక్కారెడ్డి

ఆదోనిలో మాట్లాడుతున్న నాయకులు

ఎమ్మిగనూరులో మాట్లాడుతున్న బీవీ

ఆలూరులో మాట్లాడుతున్న కోట్ల సుజాతమ్మ

'యుటిఎఫ్ స్వర్ణోత్సవ వేడుకలను జయప్రదం చేయండి'

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

యుటిఎఫ్ 50 వసంతాల స్వర్ణోత్సవ ప్రారంభ వేడుకలను జయప్రదం చేయాలని యుటిఎఫ్ ఆదోని డివిజన్ నాయకులు కోరారు. యుటిఎఫ్ 50వ సంవత్సరంలోకి అడుగు పెట్టిన సందర్భంగా అక్టోబర్ 1న విజయవాడలో స్వర్ణోత్సవ వేడుకలు ప్రారంభమవుతున్నాయని తెలిపారు. ఈ ప్రారంభ వేడుకలను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం తహశీల్దార్ వెంకటలక్ష్మి చేతులమీదుగా గోడ పత్రికను ఆవిష్కరించారు. జిల్లా సహాధ్యక్షు లు బి.జీవిత, జిల్లా కార్యదర్శి గాది లింగప్ప, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు శ్రీనివాసులు, మండల అధ్యక్షులు రామాంజనేయులు, రుద్రముణి, ఉరుకుం దయ్య, శివకుమార్ గౌడ్, నరసయ్య గౌడ్, లింగన్న, రంగన్న, సుధాకర్, రామ్మూర్తి, గంగాధర్, కృష్ణుడు, సిద్ధప్ప, శ్రీనివాసులు, రంగారెడ్డి, రమణారెడ్డి, రాముడు, నాగేష్ పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలు

- వైసిపి రాష్ట్ర యువ నాయకులు ప్రదీప్ రెడ్డి

ప్రజాశక్తి - కౌతాళం

సంక్షేమ పథకాలను వివరిస్తున్న ప్రదీప్‌రెడ్డి

రాష్ట్రంలో ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని, ఈ ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెందుతుందని వైసిపి రాష్ట్ర యువ నాయకులు వై.ప్రదీప్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని కుంబాలనూరు సచివాలయం క్యాంప్-2 రెండోరోజు 'గడపగడపకు మనం ప్రభుత్వం' నిర్వహించారు. గ్రామంలో తమ దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి రూ.20 లక్షల నిధులతో అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. సర్పంచులు సుందరమ్మ, వీరేష్, ఎంపిటిసి ముత్తన్న, నాయకులు అనిల్, బుచ్చయ్య, చక్రవర్తి, రామస్వామి, మండల నాయకులు ప్రహ్లాద దేశాయి స్వామి, ఉరుకుంద ఈరన్నస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ నాగరాజుగౌడ్, ఎంపిపి అమరేశ, కో ఆప్షన్ సభ్యులు మాబుసాబు, రామన్నగౌడ్, ఏకంరెడ్డి, ఎంపిడిఒ సుబ్బరాజు, పిఆర్ ఎఇ శ్రీనివాస్, ఎఒ శేషాద్రి పాల్గొన్నారు.

షేక్షావలీ, షాషావలీ దర్గా అభివృద్ధికి కృషి

- డిఎండబ్ల్యుఒ సబియా పర్వీన్

ప్రజాశక్తి - హోళగుంద

షేక్షావలీ, షాషావలీ దర్గా అభివృద్ధికి కృషి చేస్తానని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిని సబియా పర్వీన్ తెలిపారు. శనివారం మండలంలోని ఎల్లార్తి షేక్షావలీ, షాషావలి దర్గా హుండీ లెక్కింపును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. దర్గాకు వచ్చే భక్తులకు మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. మరుగుదొడ్లు లేక మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు గుర్తించామని తెలిపారు. తాగునీరు, స్నానపు గదులు, సిసి రోడ్ల నిర్మాణం కోసం రాష్ట్ర మైనారిటీ అధికారులకు ప్రతిపాదనలు పంపుతామని చెప్పారు. దర్గాకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌ను నియమించడం వల్ల భక్తులకు న్యాయం జరుగుతోందని తెలిపారు. గతంలో గుత్తేదారుల చేతుల్లో దర్గా ఉన్నప్పుడు ఆదాయం అంతంత మాత్రమే ఉండేదని, ప్రస్తుతం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అబ్దుల్ రహమాన్ పర్యవేక్షణలో ఉందని తెలిపారు. జూన్ 24 నుంచి సెప్టెంబర్ 23 వరకు హుండీ లెక్కింపు చేపట్టినట్లు చెప్పారు. ఆదాయం రూ.9 లక్షలు పెరిగినట్లు తెలిసింది. ఆదోని డివిజన్ వక్ఫ్ బోర్డ్ అధికారి అల్తాఫ్ హుస్సేన్, కర్నూలు, నంద్యాల ఉమ్మడి జిల్లాల ఆడిటర్ ఇమ్రాన్, పోలీసు గురు ప్రసాద్ పాల్గొన్నారు.

బాబు విడుదల కోసం పోస్ట్ కార్డు ఉద్యమం

ప్రజాశక్తి - ఆదోని

చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ, ఆయనను విడుదల చేయాలని పోస్ట్ కార్డు ఉద్యమాన్ని ఉధృతం చేస్తున్నట్లు టిడిపి మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె కృష్ణమ్మ పేర్కొన్నారు. శనివారం మాజీ ఎంపిపి భర్త మురళీ, టిడిపి సీనియర్ నాయకులు, క్లస్టర్ ఇన్‌ఛార్జీ రిక్షా నాగన్న, బాబురావు, నాగేంద్ర, రాజు, పరమేష్, రామాంజి, జాంబన్న పోస్ట్ కార్డు సంతకాల సేకరణను ప్రారంభించారు.

NAME CHANGE

I, YEDDUPENTA HANUMANNA S/o. HANUMANTHU(Old Name) R/o. 34, SC Colony, Ramakonda Village, Tuggali mandal, Kurnool dist, AP.,

I Changed my name as H.ANUMANNA S/o HANUMANTHU Henceforth I will be known as YEDDUPENTA HANUMANNA

మహారాజ శ్రీ కర్నూలు 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఐ.ఎ.నెం.33/2023 ఇన్ ఓ.యస్.నెం.154/2023

మేడమ్ విజయ్‌బాబు ... అర్జీదారు/వాది

-వర్సెస్-

యం/యస్. పరిమళా ఎజెన్సీస్ రెప్రజెంటెడ్ బై బి.శరత్ బాబు మరియు ఇద్దరు ... రెస్పాండెంట్లు / ప్రతివాదులు

రెండవ రెస్పాండెంటుకు నోటీసు

అత్తులూరి వినయ్‌కుమార్ తండ్రి రామస్వామి, వయస్సు 38 సంవత్సరాలు, వ్యాపారం, ఇంటి.నెం.51/14/17ఎ, బళ్లారి రోడ్డు, కర్నూలు.

పై అర్జీదారుడు మీపై దావ దాఖలు చేసి రెండవ రెస్పాండెంటు యొక్క స్థిరాస్థి జప్తి కోరినాడు అని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. మీకు ఎలాంటి అక్షేపణలు వున్నచో పై కోర్టు ఎదుట 13-10-2023 వ తేది ఉదయం 10.00 గంటలకు మీరు కాని మీ తరుపు న్యాయవాది ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేది : 13-10-2023

టి.ఈశ్వర్‌బాబు
అర్జీదారు/ తరుపు అడ్వకేటు,
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఐ.పి.నెం.36/2023

వై.వెంకటరమణ ... అర్జీదారు

-వర్సెస్-

అర్.చంద్రశేఖర్‌బాబు మరియు వగైరా ... రెస్పాండెంట్లు

జనరల్ నోటీసు

కర్నూలు జిల్లా, కర్నూలు గ్రామ ప్రజలకు తెలియజేయడమేమనగా పై నెంబరులో ఐ.పిలో అర్జీదారు తనను దివాళాదారుగా తీర్మానించమని కోరుతూ పై కోర్టులో ఐ.పి అర్జీ దాఖలు చేశారు. ఇందుపైన 8,11,12 రెస్పాండెంట్లకు కోర్టు నుండి పలుమార్లు నోటీసులు పంపినను మీకు చేరనందున కోర్టువారు మీకు ఈ పత్రిక ద్వారా నోటీసులు తెలుపమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున మీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 03-10-2022వ తేది పగలు 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీపరోక్షమున పై అర్జీని విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేది : 03-10-2022

మద్దూరి రవీంద్రకుమార్,
అర్జీదారు తరుపు అడ్వకేటు
కర్నూలు.

IN THE COURT OF THE IIND ADDL DISTRICT JUDGE KURNOOL AT ADONI.
O.S. NO.31/2018.

Between:
A.Ambadas and others - Plaintiffs
Vs.
K. Shankar and others - Defendants

TO:

D-8: K. Padmavathi, Bharath Petroleum Corporation Limited, resident of 18/1289-1, Ward No.18, Shakti Nagar, Yemmiganur, Kurnool District.
D-11: M. Ramlingappa H.No.18/1289-3-3, Shakti Nagar, Yemmiganur, Kurnool District.
D-23: Mala Rangamma, H.No.18/64, Gonegandla Road, Yemmiganur, Kurnool District.
D-26: Mala Narasanna, Gudikal post, Yemmiganur Mandal, Kurnool District.

Whereas the above named the Plaintiffs filed the above suit partition and separate possession of the suit schedule properties. You are hereby directed to appear before this Honorable court on 30-10-2023 either in person or your Advocate and file your written statement if any, failing which the matter will be decided in your absence and you will be set ex-parte.

SHRI. L.K. SUNDAR SINGH
ADVOCATE FOR PLAINTIFFS.
ADONI-518301.
KURNOOL DISTRICT.

మహారాజ శ్రీ కర్నూలు మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఓ.యస్.నెం.362/2023

బి.దినేష్‌కుమార్ ... వాది

-వర్సెస్-

యస్.ప్రియదర్శిని ... ప్రతివాది

ప్రతివాదికి సమను

యస్.ప్రియదర్శిని తండ్రి యస్.డేవిడ్‌రాజు, ఆర్ట్ టీచరు, డిల్లీ పబ్లిక్ స్కూలు, ఇంటి.నెం.47/110-ఎ,బుధవార్‌పేట, కర్నూలు. ప్రస్తుతము ఇంటి.నెం.45/467, బుధవార్‌పేట,కర్నూలు.

పై కనిన వాది తనకు రావలసిన ప్రామిసరి నోట్లు తేది. 8-3-2020 తేది.11-3-2020 మరియు 26-6-2020 బాకీ మొత్తము రాబట్టుకొనుటకు వడ్డీతో సహ రూ.4,50,478/-లు రాబట్టు కొనుటకు పై కోర్టులో పై దావాను దాఖలు చేసి వున్నాడు. సదరు దావా 19-10-2023 వ తేదిన వాయిదా వేసివున్నాడు.

కావున ప్రతివాది అయిన మీకు ఈ సమను ద్వారా తెలియజేయడం ఏమనగా, మీరు తేది 19-10-2023 ఉదయం 10.00 గంటలకు మీరు కాని మీ తరుపు న్యాయవాది ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేది : 19-10-2023

యం.షఫివుల్లా అన్సారి,
వాది/ తరుపు అడ్వకేటు,
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఐ.ఎ.నెం.34/2023 ఇన్ ఓ.యస్.నెం.149/2023

రాచమడుగు కవిత ... అర్జీదారు/వాది

-వర్సెస్-

1. బి.శరత్ బాబు తండ్రి సుబ్రమణ్యం, వ్యాపారం, షాప్ నెం.3, మయూరి హైట్స్, కింగ్ మార్కెట్, కర్నూలు.
2. అత్తులూరి వినయ్‌కుమార్ తండ్రి రామస్వామి, వయస్సు 38 సంవత్సరాలు, వ్యాపారం, ఇంటి.నెం.51/14/17ఎ, బళ్లారి రోడ్డు, కర్నూలు.
3. అత్తులూరి విజయ్‌కుమార్ తండ్రి రామస్వామి, వయస్సు 40 సంవత్సరాలు, వ్యాపారం, ఇంటి.నెం.56-10యఫ్, కొండయ్య గేట్, కర్నూలు.

... రెస్పాండెంట్లు / ప్రతివాదులు

రెస్పాండెంటుకు నోటీసు

పై అర్జీదారుడు మీపై దావ దాఖలు చేసి రెండవ రెస్పాడెంటు యొక్క స్థిరాస్థి జప్తి కోరినాడు అని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. మీకు ఎలాంటి అక్షేపణలు వున్నచో పై కోర్టు ఎదుట 27-09-2023వ తేది ఉదయం 10.00 గంటలకు మీరు కాని మీ తరుపు న్యాయవాది ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేది : 27-9-2023

టి.ఈశ్వర్‌బాబు,
అర్జీదారు తరుపు అడ్వకేటు
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఓ.యస్.నెం.154/2023

మేడమ్ విజయ్‌బాబు ... వాది

-వర్సెస్-

యం/యస్. పరిమళా ఎజెన్సీస్ రెప్రజెంటెడ్ బై బి.శరత్ బాబు మరియు ఇద్దరు ... ప్రతివాదులు

ప్రతివాదులకు దావా సమన్లు

1. బి.శరత్ బాబు తండ్రి సుబ్రమణ్యం, వ్యాపారం, షాప్ నెం.3, మయూరి హైట్స్, కింగ్ మార్కెట్,కర్నూలు.
2. అత్తులూరి వినయ్‌కుమార్ తండ్రి రామస్వామి, వయస్సు 38 సంవత్సరాలు, వ్యాపారం, ఇంటి.నెం.51/14/17ఎ, బళ్లారి రోడ్డు, కర్నూలు.
3. అత్తులూరి విజయ్‌కుమార్ తండ్రి రామస్వామి, వయస్సు 40 సంవత్సరాలు, వ్యాపారం, ఇంటి.నెం.56-10యఫ్, కొండయ్య గేట్, కర్నూలు.

వాది తన ప్రాంసరు నోటు బాకీ రాబట్టుకొనుటకు మీపై పై కోర్టులో దావ దాఖలు చేసినాడు. ఇందులో ప్రతివాదులు అయిన మీకు ఎమైన ఆక్షేపణలు వున్నచో పై కోర్టు ఎదుట 13-10-2023 వ తేది ఉదయం 10.00 గంటలకు మీరు కాని మీ తరుపు న్యాయవాది ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేది : 13-10-2023

టి.ఈశ్వర్‌బాబు
అర్జీదారు/ తరుపు అడ్వకేటు,
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఓ.యస్.నెం.149/2023

రాచమడుగు కవిత ... వాది

-వర్సెస్-

1. బి.శరత్ బాబు తండ్రి సుబ్రమణ్యం, వ్యాపారం, షాప్ నెం.3,మయూరి హైట్స్, కింగ్ మార్కెట్,కర్నూలు.
2. అత్తులూరి వినయ్‌కుమార్ తండ్రి రామస్వామి, వయస్సు 38 సంవత్సరాలు, వ్యాపారం, ఇంటి.నెం.51/14/17ఎ, బళ్లారి రోడ్డు, కర్నూలు.
3. అత్తులూరి విజయ్‌కుమార్ తండ్రి రామస్వామి, వయస్సు 40 సంవత్సరాలు, వ్యాపారం, ఇంటి.నెం.56-10యఫ్, కొండయ్య గేట్, కర్నూలు.

... ప్రతివాదులు

ప్రతివాదులకు దావా సమన్లు

వాది తన ప్రాంసరు నోటు బాకీ రాబట్టుకొనుటకు మీపై పై కోర్టులో దావ దాఖలు చేసినది. ఇందులో ప్రతివాదులు అయిన మీకు ఎమైన ఆక్షేపణలు వున్నచో పై కోర్టు ఎదుట 27-09-2023 వ తేది ఉదయం 10.00 గంటలకు మీరు కాని మీ తరుపు న్యాయవాది ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేది : 27-9-2023

టి.ఈశ్వర్‌బాబు
వాది తరుపు అడ్వకేటు,
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఐ.పి.నెం.33/2023

సుల్తాన్‌ఖాన్ ... అర్జీదారు

-వర్సెస్-

యం.లీలావతి 11 మంది ఇతరులు ... రెస్పాండెంట్లు

జనరల్ నోటీసు

1. బి.శరత్ బాబు తండ్రి సుబ్రమణ్యం, వ్యాపారం, షాప్ నెం.3, మయూరి హైట్స్, కింగ్ మార్కెట్, కర్నూలు.
2. అత్తులూరి వినయ్‌కుమార్ తండ్రి రామస్వామి, వయస్సు 38 సంవత్సరాలు, వ్యాపారం, ఇంటి.నెం.51/14/17ఎ, బళ్లారి రోడ్డు, కర్నూలు.
3. అత్తులూరి విజయ్‌కుమార్ తండ్రి రామస్వామి, వయస్సు 40 సంవత్సరాలు, వ్యాపారం, ఇంటి.నెం.56-10యఫ్, కొండయ్య గేట్, కర్నూలు.

కర్నూలు జిల్లా, కర్నూలు గ్రామ ప్రజలకు తెలియజేయడమేమనగా పైనెంబరులో ఐ.పిలో అర్జీదారు అయిన సుల్తాన్‌ఖాన్ తండ్రి ఇబ్రహీంఖాన్, ఇంటి.నెం.57/27/5, ఖందేరి వీధి, కర్నూలు అనునతడు తనను దివాళాదారుగా తీర్మానించమని కోరుతూ పై కోర్టులో దివాళా అర్జీదాఖలు చేసినాడు. ఇందులో ఎవరికైనా ఏమైన అక్షేపణలు వున్న యెడల 29-9-2023వ తేది పగలు 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీపరోక్షమున పై అర్జీని విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేది : 29-9-2023

అబ్దుల్‌కరీం,
అర్జీదారు తరుపు అడ్వకేటు
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఓ.యస్.నెం.230/2023

సి.ప్రవీణ్‌కుమార్ ... వాది

-వర్సెస్-

అత్తులూరి విజయ్‌కుమార్ తండ్రి రామస్వామి, వయస్సు 40 సంవత్సరాలు, వ్యాపారం, ఇంటి.నెం.56-10యఫ్, కొండయ్య గేట్, కర్నూలు. ... మొదటి ప్రతివాదికి

మొదటి ప్రతివాదికి దావా సమన్లు

వాది మీపై పైకోర్టులో దావ దాఖలు చేసి,మీరు ఎ.మంజుషకు వ్రాసి రిజిష్టరు చేసి ఇచ్చిన గిఫ్ట్ పత్రమును రద్దు చేయవలసినదిగా కోరుతూ పై దావా దాఖలు చేసియున్నాడు. మీకు ఎమైన ఆక్షేపణలు వున్నచో పై కోర్టు ఎదుట 03-10-2023 వ తేది ఉదయం 10.00 గంటలకు మీరు కాని మీ తరుపు న్యాయవాది ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేది : 03-10-2023

టి.ఈశ్వర్‌బాబు
వాది తరుపు అడ్వకేటు,
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఒ.యస్.నెం.657/2023

ఆంధ్రప్రగతి ప్రగతి గ్రామీణ బ్యాంకు మెయిన్ బ్రాంచి,కర్నూలు, రెప్రజెంటెడ్ బై ఇట్స్ సీనియర్ మెనేజరు ... వాది

-వర్సెస్-

షేక్ మొహమ్మద్ మహబూబ్‌బాష మరియు ఇతరులు ... ప్రతివాది

ప్రతివాదులకు దావా సమన్లు

1. షేక్ మొహమ్మద్ మహబూబ్‌బాష, తండ్రి యస్.యం.డి. కాశీం, ఇంటి.నెం.27/4, రంగరాజువీధి, కర్నూలు.
2. సయ్యద్ నజీర్ హుసేన్ తండ్రి యస్.యం.డి.హుసేన్, ఇంటి.నెం.78/81-6-9, క్రిష్ణనగర్, కర్నూలు.

పై నెంబరు దావాలో వాది, ప్రతివాదులైన మీ మీద దావా మొత్తం రూ.1,89,062/-లు ఇందుపైన వడ్డీ,కోర్టు ఖర్చులు రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసినారు. ఇందులో ప్రతివాదులైన అయిన మీకు పై కోర్టు నుండి పలుమార్లు సమన్లు పంపినను మీకు చేరనందున కోర్టువారు ఈ పత్రిక ద్వారా సమన్లు తెలుపమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున ప్రతివాదులైన అయిన మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల 03-10-2023 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు న్యాయవాది ద్వారా కాని హాజరై మీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేది : 03-10-2023

బి.అమరనాథ్
వాది పరం న్యాయవాది,
కర్నూలు.

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జ్ కోర్ట్, ఆదోని

S.O.P. No. : 08/2023

Between
వై. సంజమ్మ ...Petitioner.
Versus
NIL ... Respondents.

పబ్లిక్ నోటీస్

ఇందుమూలంగా యావత్ మందికి తెలియజేయడం యేమనగా అర్జీదారుని కుమార్తె అయిన స్వర్గీయ వై.నాగమణి, హెడ్ పోస్ట్ ఆఫీసు, ఆదోనిలో సివింగ్ అక్కౌంట్లో వున్న రూ :1,42,818/- (అక్షరాల ఒక లక్ష నలభై రెండు వేల యెనిమిది వందల పదునెనిమిది మాత్రమే) మరియు ఫిక్సెడ్ డిపాజిట్ చేసిన రూ. 2,00,000/- (అక్షరాల రెండు లక్షలు మాత్రమే) వడ్డీతో పాటు తీసుకొనుటకు వారసత్వపు సర్టిఫికెట్ (succession certificate) వై.సంజమ్మ (అర్జీదారురాలు) పేరున ఇవ్వడానికి, SOP No: 08/2023 అను అర్జీ దాఖలు చేసియున్నారు. ఇందు గురించి యెవరికైనా యేమైన అభ్యంతరాలు మరియు అక్యేపనులుయున్న యడల, ఆదోని సీనియర్ సివిల్ జడ్జ్ కోర్ట్ లో తేది: 09/10/2023న, ఉదయం 10:30 గంటలకు హాజరై అభ్యంతరాలు తెలపగలరని యీ పబ్లిక్ నోటీస్ ద్వారా తెలియజేయడము అయినది.

SCHEDULE

1) Amount laying in postal Saving Account ID No: ID No: 350474107, Adoni with the following particulars:-

Name	Account ID No	Amount
Y. Nagamani	350474107	Rs. 1,42,818/-

2) Amount laying in deposit Account ID No: 4048789538, Adoni with the following particulars:-

Name	Account No	Amount
Y.Nagamani	4048789538	2,00,000/-

కోర్ట్ ఉత్తర్వుల మేరకు

ఇట్లు
సి.సోమశేఖర్,
అడ్వకేట్, ఆదోని.

మహారాజ శ్రీ కర్నూలు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి గారి కోర్టులో

జి.ఓ.పి.నెం.6/2023

1. వాల్మీకి బజారి
2. శ్రీమతి చిట్యాల కొట్ల ప్రియ,
3. కుమారి వి.గాయత్రి
4. కుమరి వి.ప్రవల్లిక
5. కుమారి.వి.హరిచందన
6. వి.రామ్‌చరణ్ ... అర్జీదారులు

-వర్సెస్-

లేరు ... రెస్పాండెంట్లు

జనరల్ నోటీసు

కర్నూలు జిల్లా, కోడుమూరు సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, క్రిష్ణగిరి మండలం, ఆగవేలి గ్రామ ప్రజలకు తెలియజేయడమేమనగా పై నెంబరు జి.ఓ.పిలో అయిన వి.రామ్‌చరణ్ మైనర్ గార్డియన్‌గా 1వ అర్జీదారు అయిన వాల్మీకి బజారి తండ్రి వి.రమణ, ఇంటి.నెం.1-191, బి.సి.కాలనీ, పి.కోటకొండ గ్రామం, దేవమకొండ మండలం, కర్నూలు జిల్లా అనునతడు తనను గార్డియన్‌గా నియమించమని 6 అర్జీదారు మైనరు పేర ఉన్న షెడ్యూలు ఆస్తిని మైనరు సంరక్షణ కొరకు విక్రయించుటకు పర్మిషన్ ఇప్పించమని 1వ అర్జీదారు అర్జీదాఖలు చేసినాడు. ఇందులో ఎవరికైనను ఆక్షేపణలు ఉన్న యెడల 03-10-2023 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరు కాని మీ తరుపు న్యాయవాది ద్వారా కాని పై కోర్టులో హాజరై తెలుపుకొనగలరు. లేని యెడల సదురు అర్జీని మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

Schedule:- Land Situated at Kurnool District and Division, Kodumur Sub-Division, Krishnagiri Mandal, Agaveli village in Sy.No.126/2 to an extent of Ac.5.00 cents with in the following boundaries.

East : Land of Yerukala Maddilety
West : Land of Guddennagari Koulutlaiah.
North : Land of Ramlingi Sivanna.
South : Rastha.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

బి.దేవపాల్,
శ్రీమతి ఆర్.కరుణజ్యోతి,
అర్జీదారు పరం అడ్వకేట్లు,
కర్నూలు.

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా నాయకులు నాగరాజు

చితికిపోతున్న టమోటా రైతు

- ప్యాపిలి మార్కెట్లో భారీగా ధర పతనం

- 25 కిలోల బాక్స్ ధర రూ. 50 నుంచి 75 లోపే

- గిట్టుబాటు ధర లేక అప్పలపాలవుతున్న రైతన్న

ప్రజాశక్తి -ప్యాపిలి

టమోటా ధరల పతనం కొనసాగుతూనే ఉంది. దీంతో రైతులు దిక్కుతోచక ఆందోళన చెందుతున్నారు. ప్యాపిలి మార్కెట్‌లో టమోటా ధర కిలో 2, 3 రూపాయలు మాత్రమే పలుకుతుండడంతో రైతులు కోత కూలీలు రావడం లేదు. టమోటాకు గిట్టుబాటు ధరలు లేకపోవడంతో వాటిని పొలాల్లో అలాగే వదిలేస్తున్నారు. మరికొందరు మార్కెట్‌కు తీసుకెళ్లే ఖర్చులు కూడా రావడం లేదని పారబోస్తున్న పరిస్థితి నెలకొంది. పంట చేతికి వచ్చేసరికి ధర పడిపోవడంతో పెట్టిన పెట్టుబడి రాక రైతులు అప్పలపాలై తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఉమ్మడి కర్నూలు జిల్లాలో సుమారు 14 వేల ఎకరాల్లో టమోటా పంటను రైతులు సాగు చేశారు. ప్యాపిలి మండలంలో 3,665 ఎకరాలలో రైతులు పంటను సాగు చేశారు. పంట సాగుకు ఎకరాకు దాదాపు రూ. 30 వేల నుంచి 40 వేల రూపాయల వరకు పెట్టుబడులు పెట్టారు. నెలన్నర క్రితం ఆకాశాన్నంటిన టమోటా ధరను చూసి రైతులు ఎంతో సంతోష పడ్డారు. అయితే ప్రస్తుతం టమోటా ధర పూర్తిగా పడిపోవడంతో దిగాలు చెందుతున్నారు. ప్యాపిలి మార్కెట్‌కు భారీగా టమోటా సరుకు వస్తుంది. ప్రస్తుతం మార్కెట్‌కు రోజుకు దాదాపు 15 వేల బాక్సుల వరకు టమోటాలు వస్తున్నాయి. ఇతర ప్రాంతాల నుంచి కొనుగోలుదారులు రాకపోవడంతో టమోటా ధర ఒక్కసారిగా పడిపోయింది. 25 కిలోల టమోటా బాక్స్ ధర రూ. 50 నుంచి 75లోపే పలుకుతుండడంతో రైతులకు దిక్కుతోచడం లేదు. నెలన్నర కిందటి వరకు క్వింటాళ్ల కొద్ది టమోటాలు తీసుకొచ్చి సంచులతో డబ్బులు తెచ్చుకున్న రైతులు నేడు ఖాళీ జేబులతో ఇంటికి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. జూన్ రెండో వారం నుంచి టమోటా ధర ఒక్కసారిగా వంద రూపాయలకు పైగా పెరిగింది. గత రెండు వారాల నుంచి టమోటా ధర నేలచూపులు చూస్తుండడంతో రైతులు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. మూడు నెలల పాటు సామాన్యులకు కన్నీళ్లు పెట్టించిన టమోటా నేడు రైతులకు కన్నీళ్లు తెప్పిస్తోంది. ప్రస్తుతం టమోటాను మార్కెట్‌కు తెస్తే కనీసం రవాణా చార్జీలు, పంట కోత కూలీలు కూడా రావడం లేదు. పంటను రోడ్డుపై పారబోసే పరిస్థితి నెలకొంది. టమోటా రైతులను ఆదుకునేందుకు ప్రాసెసింగ్ యూనిట్, జ్యూస్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గతంలో అనేక హామీలు ఇచ్చారు. హామీలు ఇచ్చి దాదాపుగా నాలుగున్నర సంవత్సరాలు దాటినా వాటి అమలు దిశగా ఒక్క అడుగు పడలేదు. ఇప్పటికైనా టమోటా జ్యూస్ పరిశ్రమను ఏర్పాటు చేసి ఆదుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

ప్యాపిలి మార్కెట్‌కు వచ్చిన టమోటా

రవాణా ఖర్చులు కూడా రావడం లేదు

మార్కెట్‌లో 25 కిలో టమోటా బాక్స్ ధర వంద రూపాయలకు దరిదాపులకు కూడా రావడం లేదు. పంట కోత కూలీలు, రవాణా ఖర్చులు సైతం రావడం లేదు. ప్రస్తుత ముఖ్యమంత్రి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు టమోటా జ్యూస్ పరిశ్రమను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలైనా ఇచ్చిన హామీ అమలుకు నోచుకోవడం లేదు. జ్యూస్ పరిశ్రమను ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలి.

- రైతు కంబగిరి, హెచ్ఆర్ పల్లి గ్రామం.

గిట్టుబాటు ధర లేక అప్పుల పాలవుతున్నాం

టమోటా పంటకు గిట్టుబాటు ధర లేక విలవిలలాడుతున్నాం. పెట్టిన పెట్టుబడులు రాక అప్పుల పాలవుతున్నాం. ప్యాపిలి మండలంలో టమోటా ఎక్కువగా పండించే రైతులు ఉన్నారు. జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తే రైతులకు మేలు జరుగుతుంది. గతంలో సిఎం పాదయాత్రలో జ్యూస్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తామన్నారు. కావున జ్యూస్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేసి టమోటా రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

- రైతు వెంకట్రాముడు, కలుచట్ల గ్రామం.

విద్యుత్ భారాలు తగ్గించాలి

- స్మార్ట్ మీటర్లు బిగించడం నిలిపివేయాలి - 27న ధర్నాను జయప్రదం చేయండి

- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

ప్రజాశక్తి - నంద్యాల

రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ బారాలు తగ్గించాలని, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు స్మార్ట్ మీటర్లు బిగించడం నిలిపివేయాలని రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు డిమాండ్ చేశారు. విద్యుత్ సవరణ బిల్లు 2022ను ఉపసంహరించుకోవాలని వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఈ నెల 27న నంద్యాల కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాలో ప్రజలు భారీ ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. శనివారం నంద్యాలలోని సిపిఎం కార్యాలయంలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిపిఎం పట్టణ కార్యదర్శి పుల్లా నరసింహులు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రంగనాయుడు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎ.నాగరాజు, సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు రఫీ హాజరై మాట్లాడారు. 2002లో టిడిపి ప్రభుత్వం రూ. 750 కోట్లు ప్రజలపై విద్యుత్ భారాలు మోపిందని, అప్పుడు వామపక్ష పార్టీలు, ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపట్టిన తర్వాత చంద్రబాబు నాయుడు మళ్లీ 10 సంవత్సరాల వరకు అధికారంలోకి రాలేదన్నారు. అప్పటి నుంచి ఏ ప్రభుత్వమైనా కరెంటు చార్జీలు పెంచాలంటే భయపడేవని, కానీ ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజలపైన రూ. 10 వేల కోట్ల విద్యుత్ భారాలు మోపారని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ విధానాలను తూచా తప్పకుండా పాటిస్తుందని, అందుకే విద్యుత్ భారాలు భారీగా మోపారన్నారు. రైతులకు పగలు పూటనే ఉచిత విద్యుత్ ఇస్తానని, ఈ రోజు రైతులపై కూడా పెనుభారం మోపి మోటర్లకు మీటర్లు బిగిస్తానంటున్నారని, ట్రూ అప్, సర్దుబాటు చార్జీలు పేరుతో వేల కోట్ల రూపాయల భారం మోపారని అన్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌ను రద్దు చేయాలని చూస్తున్నారని, ఎస్సీ, ఎస్టీలకు, వృత్తిదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందించాల్సి ఉన్నా అమలు చేయడం లేదన్నారు. 200 యూనిట్ల లోపు వినియోగించే పేదలందరికీ ఉచిత విద్యుత్తును అందించాలని, విద్యుత్ సవరణ బిల్లు 2022ను ఉపసంహ రించుకోవాలని వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఈ నెల 27న రాష్ట్రవ్యాప్తంగా అన్ని కలెక్టరేట్ల ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే నంద్యాల కలెక్టర్ ఆఫీస్ దగ్గర జరిగే ధర్నాలో ప్రజలు భారీ ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం నాయకులు బాబా ఫక్రుద్దీన్, తోట మద్దులు, ప్రసాద్, కెఎండి గౌస్, దొమ్మరి శ్రీనివాసులు, రామరాజు, డీ లక్ష్మణ్, వెంకట్ లింగం, శివ, ఓ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

వరాలివ్వని సిఎం

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కర్నూలు, నంద్యాల జిల్లాల్లో పర్యటించారు. తొలుత కర్నూలు జిల్లా క్రిష్ణగిరి మండలం ఆలంకొండ వద్ద 77 చెరువులకు నీటిని నింపే పథకాన్ని స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. అనంతరం నంద్యాల జిల్లా డోన్‌లో నిర్వహించిన బహిరంగ సభలో సిఎం మాట్లాడారు. ఈ సందర్భంగా ఉమ్మడి కర్నూలు జిల్లాకు సిఎం ఎలాంటి వరాలూ ఇవ్వలేదు. ఎలాంటి హామీలనూ సిఎం తన ప్రసంగంలో ప్రస్తావించలేదు. కేవలం చెరువులకు నీళ్ళు నింపే అంశానికే ప్రసంగాన్ని పరిమితం చేశారు. చంద్రబాబు మీద కొన్ని వ్యాఖ్యలు చేశారు. అంతే గానీ జిల్లాకు సంబంధించిన వేదవతి, నగరడోణ, జొలదరాసి వంటి పెండింగ్ ప్రాజెక్టులను ఏమి చేస్తారో ఒక ముక్క కూడా చెప్పలేదు. పోతిరెడ్డిపాడు సామర్థ్యం పెంచుతామని పాతపాటే పాడారు. వివాదాలతో పనులు ఆగిపోయిన రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు సాగుతున్నట్లు చెప్పారు. ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి వేదిక మీద అడిగిన అంశాన్ని కూడా ముఖ్యమంత్రి అసలు పట్టించుకోలేదు. డోన్‌లో హార్టికల్చర్ పాలిటెక్నిక్ ఏర్పాటు చేయాలని బుగ్గన తన ప్రసంగంలో పేర్కొన్నారు. దానిపైనా సిఎం ఏ మాత్రమూ స్పందించ లేదు. ఉమ్మడి జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి జిల్లా సమస్యలను పట్టించుకోలేదు. అలా వచ్చి ఇలా వెళ్లినట్లు ముఖ్యమంత్రి పర్యటన ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ఘనంగా గణనాథుల నిమజ్జనం

ఈ వారంలో జిల్లాలో గణనాదులు కొలువు దీరారు. జిల్లాలో కొన్ని మండలాల్లో మూడు రోజుల పాటు గణనాథులకు పూజలు నిర్వహించి నిమజ్జనం చేశారు. నంద్యాల జిల్లా కేంద్రంతో పాటు మరి కొన్ని మండలాల్లో ఐదు రోజుల పాటు పూజలు నిర్వహించి ఘనంగా నిమజ్జనం చేశారు.

ఐదు మండలాల్లో కురిసిన వర్షం.. మరికొన్ని మండలాల్లో ఎండుతున్న పంటలు..

ఈ వారంలో జిల్లాలోని ఐదు మండలాల్లో భారీ వర్షం కురిసింది. ఆత్మకూరు మహానంది, సంజామల, రుద్రవరం, పగిడ్యాల మండలాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లాయి. వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మరికొన్ని మండలాల్లో వర్షాలు లేక పంటలు ఎండిపోతున్న పరిస్థితి నెలకొంది. ఇప్పటికే పలు పంటలు ఎండిపోయాయి. జిల్లా వ్యాప్తంగా సాధారణ సాగు కంటే పంటల సాగు తగ్గింది. 56 శాతం మాత్రమే పంటలు సాగు అయ్యాయి.

జిల్లాలో యుటిఎఫ్ ప్రచార జాతా..

యుటిఎఫ్ గోల్డెన్ జూబ్లీ సందర్భంగా చేపట్టిన ప్రచార జాతా జిల్లాలో సాగింది. కర్నూలు జిల్లా నుండి నంద్యాల జిల్లాలోకి ప్రవేశించిన జాతా పాణ్యం, నంద్యాల, ఆళ్లగడ్డ మీదుగా సాగింది. అనంతరం జాతా కడప జిల్లాలోకి ప్రవేశించింది. జాతాలో యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ, రుద్రవరం మండలాల్లో భారీ వర్షం

- పొంగి ప్రవహించిన వాగులు, వంకలు

- నీట మునిగిన పంటలు - దెబ్బతిన్న రహదారులు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ/రుద్రవరం

ఆళ్లగడ్డ, రుద్రవరం మండలాల్లో శనివారం తెల్లవారుజామున ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో పల్లపు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. ఆళ్లగడ్డ పట్టనంలోని ఎద్దుల పాపమ్మ కళాశాల మైదానం, ఆర్టీసీ గ్యారేజ్ వద్ద నీరు చేరాయి. రైతులు సాగు చేసిన మిరప, వరి, మినుము, పత్తి, జొన్న పంటలు నీట మునిగాయి. రైతులు కోత కోసి ఆరబోసుకున్న మొక్కజొన్న ధాన్యం తడిచిపోయింది. ఉయ్యాలవాడలో 6.5 సె.మీ, ఆళ్లగడ్డలో 6 సె.మీ వర్షపాతం నమోదయింది. ఆళ్లగడ్డ ప్రాంతంలోని వక్కిలేరు, కుందు, భవనాసి నదులకు భారీగా నీరు వచ్చి చేరింది. అలాగే గండ్లేరు రిజర్వాయర్ నీటితో కళకళలాడుతుంది. అహోబిలం నల్లమల అటవీ ప్రాంతంలో ఉండడంతో వర్షపు నీరు రోడ్లపై ప్రవహించాయి. చెరువులు నీటితో కళకళలాడుతున్నాయి. భారీ వర్షంతో ఎగువ అహోబిలం పరిసర ప్రాంతాలు జలపాతాలతో పర్యాటకులను ఆకట్టుకుంటున్నాయి.

రుద్రవరం : రుద్రవరం మండలంలోని పలు గ్రామాలలో కురిసిన భారీ వర్షానికి వాగులు, వంకలు పొంగి ప్రవహించాయి. దాదాపు 40.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. తెల్లవారుజాము నుండి ఉదయం వరకు రుద్రవరం నుండి ఆలమూరు పరిధిలోని పలు గ్రామాలలో భారీ వర్షం కురవడంతో వాగులు వంకలు పొంగిపొర్లాయి. ఆలమూరు గ్రామ సమీపంలోని అట్టెడ వాగు పొంగి ప్రవహించింది. ఆర్ నాగులవరం వద్ద వాగు ఉధృతంగా ప్రవహించి రోడ్డుపై వర్షపు నీరు ప్రవహించడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. తిప్పారెడ్డిపల్లె గ్రామం వద్ద రోడ్డుపై నీరు ఉధృతంగా ప్రవహించింది. దీంతో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఆలమూరు, చిత్రేణిపల్లె, ముకుందాపురం, హరినగరం, తండా, తిమ్మనపల్లె, నరసాపురం, ముత్తలూరు, తిప్పారెడ్డిపల్లె, లింగందిన్నె, ఆర్ నాగులవరం, రెడ్డి పల్లె, రుద్రవరం గ్రామాల పరిధిలో రైతులు సాగుచేసిన మిరప, పత్తి ,మినుము ,వరి జొన్న పంటలు నీటిమునకకు గురయ్యాయి. మొక్కజొన్న పంట నేల వాలింది. భారీ వర్షం కారణంగా రాకపోకలకు అంతరాయం ఏర్పడడంతో రుద్రవరం నుండి దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పలు గ్రామాలలోని లోతట్టు కాలనీలు జలమయ మయ్యాయి. సంబంధిత అధికారులు స్పందించి ప్రజలు రోగాల బారిన పడకుండా పారిశుధ్య పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఆళ్లగడ్డ మండలంలో రహదారిపై ప్రవహిస్తున్న వర్షపునీరు

రుద్రవరం : రెడ్డిపల్లె సమీపంలో నేలవాలిన మొక్కజొన్న పంట

రుద్రవరం : తిప్పారెడ్డి పల్లె సమీపంలో రోడ్డుపై ప్రవహిస్తున్న వర్షపు నీరు

ఆలయ నిర్వాహకులకు విరాళం అందజేస్తున్న దాతలు

ఆలయ అభివృద్ధికి విరాళం

ప్రజాశక్తి - రుద్రవరం

రుద్రవరం మండలంలోని కొండమాయపల్లె పంచాయతీ వెలగలపల్లి గ్రామ పొలిమేరలో వెలిసిన శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి దాతలు రూ. 1 లక్ష 116 నగదు విరాళంగా శనివారం అందజేశారు. ముందుగా దాతలు స్వామి అమ్మవార్లను దర్శించుకుని అభిషేకాలు, కుంకుమార్చన, విశేష పూజలు నిర్వహించారు. అలాగే బాలాయంలో ఉన్న 850 సంవత్సరాల నాటి పాత వెంకటేశ్వర స్వామి గుడి నిర్మాణానికి రుద్రవరం గ్రామ వాసులు గంధం నాగిరెడ్డి వీరమ్మ దంపతులు రూ. 1,00,116 విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో దేవస్థానం అధ్యక్షులు సింగతల మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యక్షులు లింగం వెంకట రంగనాయకులు శెట్టి కోశాధికారి కానాల ఈడిగ వెంకట నరసింహులు, గంధం రఘునాథరెడ్డి, గంధం ప్రతాప్ రెడ్డి, గంధం మల్లీశ్వరి రెడ్డి, గంధం వెంకటేశ్వర రెడ్డి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు మంగంపల్లిలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - సంజామల

మండలంలోని మంగంపల్లి గ్రామంలో పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి చారిటబుల్ సొసైటీ వారి ఆధ్వర్యంలో నేడు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు చైర్మన్ దస్తగిరి రెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరంలో గుండె వ్యాధి, స్త్రీ వ్యాధి, ఊపిరితిత్తుల వ్యాధి, ఎముకల వ్యాధి, అన్ని రకాల వ్యాధులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. మధ్యాహ్నం ఉచిత భోజనం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శిబిరానికి వచ్చేవారు ఆధార్ కార్డు తీసుకుని రావాలన్నారు. సంజామల, ఉయ్యాలవాడ, కోవెలకుంట్ల మండలాల్లోని ప్రజలు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవలని కోరారు.

శానిటేషన్ పనులు చేపట్టాలి : కమిషనర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ప్రజలకు ఇబ్బందులు లేకుండా శానిటేషన్ పనులను చేపట్టాలని, వార్డుల పరిశుభ్రతకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రెడ్డి అన్నారు. శనివారం ఉదయం మునిసిపల్ కమిషనర్ సి.రవి చంద్రారెడ్డి, మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకిరెడ్డి , శానిటరీ ఇన్స్పెక్టర్ శానిటరీ సూపర్వైజర్‌తో కలిసి ఆర్టీసీ బస్టాండ్, హరిజన్వాడ అర్బన్ హెల్త్ సెంటర్, ఫరూక్ నగర్ రోడ్స్ పై వార్డు శానిటేషన్ పనులను పరిశీలించారు.

ఆమరణ నిరాహార దీక్ష భగ్నం

- అఖిలప్రియ, జగత్‌విఖ్యాత్ రెడ్డిలను ఆళ్లగడ్డకు పోలీసులు తరలింపు - ఇంటిలోనే దీక్షలు చేపడతాం : మాజీ మంత్రి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్/ఆళ్లగడ్డ

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ నంద్యాలలోని ఆర్‌కె ఫంక్షన్ హాల్ వద్ద మూడ్రోజుల నుండి మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, ఆమె సోదరుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షను పోలీసులు శనివారం తెల్లవారు జామున భగ్నం చేశారు. అఖిల ప్రియను, జగత్ విఖ్యాత్‌రెడ్డిని ఆళ్లగడ్డ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వైద్యులు ఆమెకు సెలైన్ బాటిళ్ళు ఎక్కించడానికి ప్రయత్నించగా ఆమె నిరాకరించారు. అనంతరం ఆమె ఆళ్లగడ్డలోని నివాసంలోనికి వెళ్లేందుకు కూడా నిరాకరించారు. తాము ఇంకా దీక్షలోనే ఉన్నామని, ఇంటి ముందున్న టెంట్‌లోనే దీక్షను కొనసాగిస్తామని, అనుమతించకపోతే పోలీసు వాహనంలోనే దీక్ష చేస్తామన్నారు. ఈ దశలో సిఐలు హనుమంత్ నాయక్ , రమేష్‌బాబు, చంద్రబాబులతో ఆమె వాగ్వాదం చేశారు. పోలీసులు ఆమె నివాసానికి బలవంతంగా తరలించారు. పట్టణ సిఐ రమేష్ బాబు ఆధ్వర్యంలో ఇంటి వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఇంటిలోనే దీక్ష చేపడతాం : భూమా అఖిలప్రియ

పోలీసులు బలవంతంగా దీక్షను భగ్నం చేశారని, ఇంటిలోనే దీక్ష చేపడుతామని భూమా అఖిల ప్రియ ప్రకటించారు. మానసిక క్షోభకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డిఎస్‌పి మహేశ్వరరెడ్డి తన సెల్ ఫోన్ లాక్కున్నారని, ఏ హక్కుతో లాక్కుంటారని ప్రశ్నించారు. దీక్షా శిబిరంలో కూర్చున్న తమ వారిపై పోలీసులు దాడులు చేశారన్నారు. చిన్నపిల్లలతో కలిసి తనకు మద్దతుగా కూర్చున్న దళిత మహిళలపై కూడా దాడులు చేశారన్నారు. తాను వారందరితో దాడులు చేసిన వారిపై కేసులు పెట్టిస్తానన్నారు.

వైద్యానికి నిరాకరిస్తున్న అఖిల ప్రియ

30 నుండి జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్‌లు

- వైద్య సేవలపై విస్తృత ప్రచారం : కలెక్టర్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్‌లను ఈనెల 30వ తేదీ నుండి పకడ్బందీగా నిర్వహించేందుకు పటిష్ట ప్రణాళిక రూపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్ వైద్యాధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్‌ల నిర్వహణపై అన్ని ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 369 విలేజ్ హెల్త్ క్లినిక్‌లు, 16 అర్బన్ హెల్త్ క్లినిక్ లు ఇతర ఆరోగ్య కేంద్రాలలో ఈ నెల 30వ తేదీ నుండి జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుల పకడ్బందీ నిర్వహణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. ప్రతి ఆరోగ్య శిబిరాన్ని ఎంపీడీవోలు, తాసిల్దార్‌లు ప్రవేశించి పర్యవేక్షించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో డిఎంహెచ్ఒ డాక్టర్ వెంకటరమణ, డిసిహెచ్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ జఫ్రుల్లా, జిల్లా పరిషత్ సీఈఓ సుబ్బారెడ్డి, ఆరోగ్యశ్రీ డిస్టిక్ కోఆర్డినేటర్ రూపేంద్ర నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియను పూర్తి చేయండి

సర్వే పూర్తయిన గ్రామాలలో పెండింగ్‌లో ఉన్న స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియను సోమవారం సాయంత్రంలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డిలు తహశీల్దార్లను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో భూసేకరణ, పిఓఎల్ఆర్ రీ సర్వే, స్టోన్ ప్లాంటేషన్, భూ హక్కు పత్రాల పంపిణీ తదితర రెవిన్యూ అంశాలపై తహశీల్దార్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారు సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగులో ఉన్న 50 గ్రామాల్లో సోమవారంలోగా భూహక్కు పత్రాలు పంపిణీ చేయాలన్నారు. జెసి మాట్లాడుతూ 167కె జాతీయ రహదారికి సంబంధించి పెండింగ్లో ఉన్న 10 గ్రామాల అవార్డ్సను పాస్ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత తహశీల్దార్‌లను ఆదేశించారు. వెలుగోడులో 2 గ్రామాలు, నంద్యాల 4, బండి ఆత్మకూరు 2, ఆత్మకూరు 2 గ్రామాలలో పెండింగ్లో ఉన్నాయని అవార్డ్స్ ప్రక్రియను పూర్తి చేసి ప్రతిపాదనలు పంపాలని సూచించారు. డిఆర్ఒ పుల్లయ్య, సంబంధిత డివిజన్, ఆర్‌డిఓలు, తహశీల్దార్లు, సెక్షన్ సూపరింటెండెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

కొత్తపల్లిని కరువు మండలంగా ప్రకటించాలి

- రైతుల సమస్యలు పట్టని ప్రజా ప్రతినిధులు

- రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రాజశేఖర్

ప్రజాశక్తి - కొత్తపల్లి

కొత్తపల్లిని కరువు మండలంగా ప్రకటించి రైతులను అన్ని విధాలా ఆదుకోవాలని ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రాజశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గడపగడపకు తిరుగుతున్న అధికార పార్టీ ప్రజా ప్రతినిధులకు రైతుల సమస్యలు పట్టడం లేదని విమర్శించారు. శనివారం కొత్తపల్లిలోని సరస్వతి పాఠశాల ఆవరణంలో ఎపి రైతు సంఘం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్లో జులై వరకు వర్షాలు లేవని, ఆ తర్వాత వచ్చిన వర్షాలకు మొక్కజొన్న, పత్తి, మినుము తదితర పంటలను రైతులు సాగు చేశారని తెలిపారు. పంటలు మొక్క దశలో ఎడతెరిపి లేని వర్షాల వల్ల నీట మునిగి దెబ్బతిన్నాయని చెప్పారు. దెబ్బతిన్న పంటలను రైతులు తీసివేసి మళ్లీ విత్తనాలు వేస్తే వర్షాలు రాక ఉన్న అరకొర పంటలు కూడా సరైన దిగుబడి వచ్చే పరిస్థితి లేదని తెలిపారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు కరువు పరిస్థితులను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలన్నారు. అన్ని పంటలకు బీమా వర్తింపజేసి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రబీ సాగుకు విత్తనాలు, ఎరువులు ఉచితంగా ఇవ్వాలని ఈ నెల 25న సోమవారం కొత్తపల్లి తహసీల్దార్ కార్యాలయం ముందు ఎపి రైతు సంఘం, ఎపి వ్యకాసం, ఎపి కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో జరిగే ధర్నాలో రైతులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్.స్వాములు, రైతు సంఘం జిల్లా నాయకులు బి.రామేశ్వరరావు, ఎస్.సంజీవరాయుడు, నాయకులు జి దాసు, పి ఏసన్న, ఎన్ గోపాల్, ఎం.బాలరాజు, రవి, ప్రకాష్ రెడ్డి, ఎస్సార్ రమణ, జ్ఞాన సూర్యుడు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు ఎ.రాజశేఖర్

పోస్టర్లు విడుదల చేస్తున్న నాయకులు

దళిత, గిరిజన సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యం

- కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘం

- చలో విజయవాడ పోస్టర్ విడుదల

ప్రజాశక్తి - నంద్యాల : దళిత, గిరిజనులకు సంక్షేమ పథకాలు అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నాయని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షులు డేవిడ్, కెవిపిఎస్ జిల్లా కోశాధికారి ఏసేపులు విమర్శించారు. ఈ నెల 29న కెవిపిఎస్, వ్యకాసం ఉమ్మడి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన చలో విజయవాడ పోస్టర్‌ను శనివారం నంద్యాల పట్టణంలోని నరసింహయ్య భవనంలో వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకులు ఎస్‌సి, ఎస్‌టి కేసులు నిర్వీర్యం చేస్తున్నారని, సబ్ ప్లాన్ చట్టాన్ని పూర్తిగా ఎత్తివేశారని తెలిపారు. ఎస్సీ కార్పొరేషన్ నిధులను దారి మళ్ళించడం, ఎస్సీ ఎస్టీలకు ఉన్న 26 రకాల పథకాలు ఎత్తివేయడం పూర్తి అన్యాయమన్నారు. అసైన్మెంట్ చట్టంలో కొత్త ఆర్డినెన్స్ తీసుకొచ్చి పేదలకు భూములు లేకుండా చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికీ భూమిలేని నిరుపేదలు లక్షల్లో ఉన్నా భూ పంపిణీ చేయకపోవడం అన్యాయమన్నారు. పేదలకు పంచడానికి భూములు ఉన్న వాటిని పరిశ్రమలకు, పెద్దలకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. దళితవాడలో అనేక రకాల సమస్యలు ఉన్నా ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మనువాద సిద్ధాంతంతో దళిత, గిరిజనులను అణచి వేస్తుందన్నారు. దళితులను అన్ని విధాలా ఆదుకోవాలని ఈనెల 25, 26వ తేదీలలో నంద్యాల జిల్లా వ్యాప్తంగా దళిత రక్షణ యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 29న చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బంగారం, సుబ్బరాయుడు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వకుళా నదిలో యువకుడు గల్లంతు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ పట్టణంలో శుక్రవారం రాత్రి జరిగిన నిమజ్జనోత్సవంలో విషాద ఘటన చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు.. శుక్రవారం ఆళ్లగడ్డలో వినాయక నిమజ్జనం వేడుకలు అర్ధరాత్రి దాటిన తర్వాత కూడా కొనసాగాయి. ఈక్రమంలో ఒక విగ్రహాన్ని క్రేన్ ద్వారా వక్కిలేరులో నిమజ్జనం చేస్తుండగా ముగ్గురు యువకులు నీళ్లలో పడిపోయారు. వీరిలో ఇద్దరు వెంటనే క్రేన్ పైకి చేరుకోగా పుల్లారెడ్డి వీధికి చెందిన శేఖర్ రెడ్డి నీటి ఉధృతిలో కొట్టుకుపోయాడు. పోలీసులు ఎంత గాలించినా ఆచూకీ లభించలేదు. శనివారం కూడా ఆచూకీ లభ్యం కాకపోవడంతో బంధువులు ఆందోళన చెందుతున్నారు. గాలింపు కోసం ప్రత్యేక సిబ్బందిని రప్పించేందుకు రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకున్నారు.

ఆటో కార్మికులపై వేధింపులు సరికాదు : సిపిఎం

ఎస్సైకి వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

ఆటో కార్మికులను వివిధ రకాల చలానాలతో విధింపులకు గురిచేయడం సరికాదని సిపిఎం ఆధ్వర్యంలో ఆటో కార్మికులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై ఎన్‌వి రమణకు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు రాక ఉపాధి లేక కుటుంబ పోషణ కోసం బ్యాంకు, ఫైనాన్స్ ద్వారా అప్పి, ఆల్ఫా, ఆటోలు తెచ్చుకుని జీవనం సాగిస్తున్న వారిపై ప్రభుత్వం వేధింపులకు గురిచేస్తోందని అన్నారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాసు, విద్యుత్ చార్జీలు పెరిగాయని, వీటికి తోడు ఇన్సూరెన్స్, పొల్యూషన్, పాసింగ్ చలానా తదితర ఖర్చులతో ఆటో కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో కార్మికులపై వేధింపులు మానుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి టి గోపాల కృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పీపకీర్ సాహెబ్, సిఐటియు రూరల్ కార్యదర్శి నాగన్న, అప్పి ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు జి వెంకట్ రెడ్డి, ఈశ్వరన్న, ఆశన్న, జమాల్, పీరయ్య ,తదితర ఆటో కార్మికులు పాల్గొన్నారు.

రాజ్యాధికారం సాధిద్దాం : బిఎస్‌పి

అభివాదం తెలుపుతున్న బీఎస్పీ నాయకులు

ప్రజాశక్తి - పగిడ్యాల

బహుజనులంతా ఏకమై రాజ్యాధికారం సాధించుకుందామని బహుజన సమాజ్ పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షులు మహేంద్ర, జిల్లా ఇన్చార్జి లాజర్, నందికొట్కూరు నియోజవర్గం ఇన్చార్జి స్వాములు అన్నారు. శనివారం మండలంలోని నెహ్రూ నగర్ గ్రామంలో ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాజ్యాధికారమే పరమావదిగా బహుజన భవిష్యత్తు కోసం మాయావతి తలపెట్టిన గ్రామ గ్రామానికి బీఎస్పి కార్యక్రమంలో భాగంగా నెహ్రూ నగర్ గ్రామంలో పర్యటించడం జరిగిందన్నారు. జ్యోతిరావు పూలే, చత్రపతి సాహు మహారాజ్, నారాయణగురుల అడుగుజాడల్లో నడిచి సామాజిక రాజకీయ రాజ్యాధికారం కోసం పోరాడుదాం అన్నారు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన వెనుకబడిన కులాల వారిని పట్టించుకునే పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో రెవెన్యూ శాఖ విఫలం

మాట్లాడుతున్న మండల సిపిఎం కార్యదర్శి రత్నమయ్య

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

ప్రజాసమస్యలు రైతుల సమస్యలు పరిష్కరించడంలో రెవెన్యూ అధికారులు విఫలమయ్యారని సిపిఎం మండల కార్యదర్శి రత్నమయ్య పేర్కొన్నారు. శనివారం బండి ఆత్మకూరు మండల కేంద్రంలో సిపిఎం మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాసిల్దార్ కార్యాలయానికి అర్జీదారులు వచ్చినప్పుడు వారి సమస్యలను పరిష్కరిం చకుండా వారిపైనే వివిధ రకాలుగా విమర్శిస్తూ తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది అర్జీదారులను ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేసిన అర్జీలను అర్జీదారుల సమస్యలను పరిష్కరించకుండా పరిష్కరించినట్టు వారితో సంతకాల సేకరించి ఫోటోలు తీసి అధికారులకు పంపుతున్నారని ఇలాంటి పద్ధతులకు ఇకనైనా తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది స్వస్తిఫలకాలని అన్నారు. జిల్లా కలెక్టర్ తాసిల్దార్ కార్యాలయం పైన ప్రత్యేక దృష్టిని సారించి బండి ఆత్మకూరు తాసిల్దార్ కార్యాలయంలో జరుగుతున్న పరిస్థితులను తెలుసుకొని తాసిల్దార్ కార్యాలయం సక్రమంగా పనిచేసేలా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. లేదంటే మండల ప్రజల తరఫున సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు రామచంద్రుడు, డేవిడ్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

ప్యాపిలి : నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం ఎదుట నిరసన

జిపిఎస్‌ను ఉపసంహరించుకోవాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి - ప్యాపిలి

ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఏమాత్రం ప్రయోజనం చేకూర్చని జిపిఎస్ విధానం అమలుని ఉపసంహరించుకోవాలని యుటిఎఫ్ ప్యాపిలి మండల జిల్లా కౌన్సిలర్ శేషయ్య డిమాండ్ చేశారు. శనివారం ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) పిలుపు మేరకు మండల పరిధిలోని రాచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, పిఆర్ పల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాత పెన్షన్ అమలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా నల్ల రిబ్బన్ ధరించి విధులకు హాజరయ్యారు. మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ అనేక రాష్ట్రాలు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని చర్యలు తీసుకుంటు ంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం వెనక్కు వెళ్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమాదేవి,ఉపాధ్యాయులు లక్ష్మా నాయక్,మహేశ్వరమ్మ, విజయ లక్ష్మీ, ఫర్జానా,రుక్మిణి, జయతులసమ్మ, మమత తదితరులు పాల్గొన్నారు. **ఆళ్లగడ్డ :** రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్‌ను రద్దుచేసి ఆస్థానంలో జిపిఎస్‌ను ఆర్డినెన్స్ ద్వారా అమల్లోకి తేవడానికి నిరసిస్తూ ఫ్యాప్టో ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన చేసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భం గా వారు మాట్లా డుతూ ఈనెల 25వ తేదీన జిల్లా కేంద్రాలలో కలెక్టరేట్ కార్యాలయం వద్ద జరిపే నిరసన ఉద్యమానికి ఉపాధ్యాయ ఉద్యోగులు తరలిరావాలన్నారు. యూటీఎఫ్ నాయకులు కిషోర్, ఐజయ్య, ఎస్టియు నాయకులు శ్రీనివాసులు, నాయకులు శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దళిత రక్షణ యాత్రను జయప్రదం చేయండి

- కెవిపిఎస్, వృకాసం

మాట్లాడుతున్న కెవిపిఎస్ జిల్లా అధ్యక్షురాలు రంగమ్మ

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

ఈనెల 23 నుండి 26 వరకు జిల్లా వ్యాప్తంగా జరుగు దళిత రక్షణ యాత్రను జయప్రదం చేయాలని కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అధ్యక్షురాలు కే రంగమ్మ, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం. నాగేశ్వరరావు లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శనివారం నాడు పట్టణంలోని భరత్ కాంప్లెక్స్ నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో నేటికీ దళితులపై దాడులు జరుగుతూనే ఉన్నాయని, రాష్ట్రంలోనూ దళితులను అత్యంత కిరాతకంగా చంపిన ఘటనలు ఉన్నాయన్నారు. యావత్ భారతదేశం తలదించుకునే విధంగా మణిపూర్ లో మనువాదుల చేతుల్లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యాచారంతో దేశం నివ్వరపోయిందని ఇంత జరిగిన మతోన్మాద ప్రధానమంత్రి మోడీ పల్లెత్తు మాట మాట్లాడకపోవడం, ద్రోహులకు రక్షణ కల్పించడం అత్యంత సిగ్గుచేటని అన్నారు. దళితులను ఆధిపత్య కులాలు పాలక పార్టీలు కేవలం ఓటు బ్యాంకింగ్‌గా చూస్తున్నాయన్నారన్నారు. ఈ నేపథ్యంలో దళితుల హక్కులు సామాజిక న్యాయం కోసం వ్యవసాయ కార్మిక సంఘం కుల వ్యవక్షత పోరాట సంఘం ఐక్యంగా రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపట్టడం జరిగిందని అందులో భాగంగా జిల్లాలో ఈనెల 14 నుండి 20 వరకు సంతకాల సేకరణ, 23 నుండి 26 వరకు జిల్లా దళిత రక్షణ యాత్రను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పక్కిర్ సాహెబ్, సిహెచ్ యు టౌన్ కార్యదర్శి గోపాలకష్ణ, మహిళా సంఘం నాయకురాలు సోడా బీబీ, జయమ్మ నీలమ్మ సుంకన్న కాటే పోగు రామదాసు తదితరులు పాల్గొన్నారు.

నగదును పంపిణి చేస్తున్న సర్పంచ్ తులసమ్మ

బీమా తక్షణ సాయం పంపిణీ

ప్రజాశక్తి - చాగలమర్రి

చాగలమర్రి పట్టణంలోని మూడవ సచివాలయ పరధిలోని కోటగడ్డ వీధి 12వ వార్డు నివాసి షేక్ అహమ్మద్ (48) ఇటీవల మృతి చెందగా ఆయన కుటుం సభ్యులకు వైఎస్సార్ బీమా తక్షణ సహాయం కింద రూ.10 వేలను సర్పంచి తులసమ్మ శనివారం అందజేసారు. గ్రామ పంచాయతీ కార్యనిర్వహణాధికారి, ఈఓఆర్‌డి సుదర్శనరావు మాట్లాడుతూ వైఎస్సార్ బీమా చేసిన వారు సహజ మరణం చెందితే లక్ష రూపాయలు ప్రభుత్వం అందజేస్తుందని, తక్షణ సాయంగా రూ.10వేలను మృతుడి భార్య రజియాకు అందజేసామని, మిగతా మొత్తాన్ని ప్రభుత్వం వారి ఖాతాలో జమ చేస్తుందన్నారు. వార్డు సభ్యురాలు గౌస్‌భీ, సచివా లయ వెల్ఫేర్ సహాయకురాలు నాగవేణి, వాలం టీర్లు షభానా,సిద్దీక్ తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ డే

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

స్థానిక నందికొట్కూర్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో శనివారం నాడు ఎన్.ఎస్.ఎస్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ షేక్ తాజుద్దీన్ అధ్యక్షత వహించి మాట్లాడు తూ... యువత దేశానికి ఎంతో ముఖ్యమని యువత ముందుకు వచ్చి ఎన్.ఎస్.ఎస్. కార్యక్ర మాలలో విరివిగా పాల్గొనాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కాజా హుస్సేన్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లుగా పనిచేసినట్లయితే దేశ సమైక్యతకు తోడ్పడిన వారు అవుతారని తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ లక్ష్యాలు విధులను గురించి విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ కో - ఆర్డినేటర్ డాక్టర్ రఘుపతి రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న వక్తలు

మృతిచెందిన రుద్రవరం తిరుపతమ్మ

మహిళ దారుణ హత్య

ప్రజాశక్తి - బేతంచెర్ల

బేతంచెర్ల మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా రైల్వే స్టేషన్ ఆవరణంలో మహిళ దారుణ హత్యకు గురైంది. వివరాల మేరకు.. బేతంచెర్ల రైల్వే స్టేషన్ సమీపంలో నివస్తున్న రుద్రవరం తిరుపతమ్మ (45)ను గుర్తుతెలియని వ్యక్తులు తల, ముఖంపై బండరాళ్లతో మోది హత్య చేశారు. ఆదివారం నాడు స్థానికులు ప్రజలు రైల్వే స్టేషన్ ఆవరణంలో దుర్వాసన రావడంతో స్థానిక పోలీసులకు సమాచారము ఇవ్వగా బేతంచెర్ల పోలీస్ స్టేషన్ ఎస్సై శివ శంకర్ నాయక్, హెడ్ కానిస్టేబుల్ తిరుపాల్ నాయక్ ఘటన స్థలానికి వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తిరుపతమ్మ స్థానిక పోలీస్ స్టేషన్లో ఉదయం పూట స్వీపర్‌గా పనిచేస్తోంది. ఈమెకు మతిస్థిమితం సరిగా లేని కూతురు ఉంది.

సెంటర్ లైట్లను పరిశీలిస్తున్న కాటసాని తిరుపాల్ రెడ్డి, ఎంపీడీవో

సెంట్రల్ లైట్లను పరిశీలన

ప్రజాశక్తి బనగానపల్లె

పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్, ఆర్టీసీ బస్టాండ్ నుండి పెట్రోల్ బంకు కూడలి వరకు ఏర్పాటుచేసిన సెంట్రల్ లైట్లనో వైసిపి అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి , ఎంపీడీవో శివరామయ్య గ్రామపంచాయతీ ఈవో ఖలీల్ శనివారం పరిశీలించారు. పట్టణంలో 8 కోట్ల రూపాయలతో వేసిన డబల్ రోడ్డుకు సెంటర్ లైట్లు ఏర్పాటు చేశారు.

ఖాళీలు భర్తీ చేయాలి : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి - నంద్యాల

రాష్ట్ర వ్యాపితంగా ఉన్న ప్రభుత్వ ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి శివ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మా ట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత హామీని ఏమాత్రం నిలబెట్టుకోలేదని అన్నారు. జాబ్ క్యాలెండర్ హామీపై చర్చించాలని వారు తెలిపారు, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక్క డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయలేదని అన్నారు. తక్షణమే ఖాళీ పోస్టులను, డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని అన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు.

మాట్లాడుతున్న నాయకులు

వినతిపత్రం ఇస్తున్న రైతు సంఘం నాయకులు

ధర్నాను విజయవంతం చేయండి

ప్రజాశక్తి - పాములపాడు

ఈనెల 25న తాసిల్దార్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సామన్న, రైతు సంఘం మండల కార్యదర్శి వెంకటేశ్వరరావు కోరారు. శనివారం నాడు మండలంలోని మిట్ట కందల, ఎర్ర గూడూరు గ్రామాలలో రైతు భరోసా కేంద్రాలలో వినతిపత్రం అందజేశారు. పాములపాడు మండలాన్ని కరూర్ మండలంగా ప్రకటించాలని తక్షణమే కరువు చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. రైతులకు రుణమాఫీ చేయాలని, రబీ సీజన్‌కు విత్తనాలు ఎరువులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

జీవ సంబంధిత ఎరువులు వాడండి : డిడిఏ

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

రైతులు తమ పంటలకు జీవసంబంధమైన ఎరువులను వాడి సహజ వనరులను కాపాడాలని వ్యవసాయ డిప్యూటీ డైరెక్టర్ జయదేవ్ తెలిపారు. శనివారం నంద్యాల మండలం చాపిరేవులగ్రామంలోని రైతు భరోసా కేంద్రం నుంది రైతు శిక్షణ కేంద్రంలో వ్యవసాయ డిప్యూటీ డైరెక్టర్ జయదేవ్ బి. మంజులవాణి, సి.శరత్, ఏవో చంద్రశేఖర్, ఏఈవోమనీ మోహన్‌రెడ్డి రైతులకు ప్రస్తుత పంటల యాజమాన్యం పద్ధతులు గురించి వివరించారు. ఈ సందర్భంగా డిడిఏ జయదేవ్ మాట్లాడుతూ అధికంగా వాటం వల్ల ఆర్థిక నష్టం జరుగుతుందని వివరించారు. రైతులు రసాయనిక క్రిమి సంహారక మందులు వినియోగం తగ్గించాలని సూచించారు.

పైపు లైను పరిశీలిస్తున్న పరిశీలిస్తున్న మాజీ జడ్పిటిసి, సర్పంచ్

మంచినీటి పైపులైన్ పరిశీలన

ప్రజాశక్తి - పగిడ్యాల

మంచినీటి పైప్ లైన్ లీకై తాగునీరు కలుషితమై గ్రామంలో ప్రజలు ఆ నీరును తాగి వాంతులు విరోచనాలు బారిన పడుతున్నారని తెలుసు కున్న పగిడ్యాలలో మాజీ జడ్పిటిసి పుల్యాల నాగిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఉపేంద్రారెడ్డి, సర్పంచు పెరుమళ్ళ శేషన్న గండి సమీపాన పైపులైను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సంకిరేణిపల్లె నుంచి పగిడ్యాల గ్రామానికి పైపులైన్ల ద్వారా మంచినీటి సరఫరా చేయడం జరుగుతుందన్నారు. గత కొద్ది రోజుల నుండి గ్రామం లోని ప్రజలు వాంతులు విరోచనాలతో వైద్యశాలలో చేరుతున్నారని వార న్నారు. పైప్ లైన్ ఎక్కడో లీకై మంచినీరు కలుషితమవుతున్నాయని గండి సమీపాన పైపులైను పరిశీలించడం జరిగిందన్నారు. గ్రామ ప్రజలకు కలు షితం లేని నీటిని అందించేందుకు కృషి చేస్తున్నామని వారు అన్నారు. పైపు లేని ఎక్కడని లీక్ అయిందో పరిశీలించి కొత్త పైప్ లైన్ వేసే విధంగా చర్యలు చేపడతామన్నారు. ప్రస్తుతం గ్రామంలో నీటి సరఫరాను నిలుపుదల చేశామన్నారు. ప్రజలకు నీటి అవసరాల నిమిత్తం ప్రత్నిన్మయ ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

దీక్షలు చేస్తున్న టిడిపి నాయకులకు మద్దతిస్తున్న మాజీ ఎమ్మెల్యే బిసి సతీమణి బిసి ఇందిరా

నందికొట్కూరులో దీక్షలో కూర్చున్న టిడిపి నేతలు

ఆదరణను తట్టుకోలేక అక్రమ కేసులు : టిడిపి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

భవిష్యత్తుకు బాబు గ్యారెంటీ కార్యక్రమానికి ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసు బనాయించారని టిడిపి నాయకులు పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడి అరెస్టును నిరసిస్తూ టిడిపి నేతలు చేపట్టిన రిలే నిరాహార దీక్షలను శనివారం జిల్లావ్యాప్తంగా కొనసాగించారు.

నంద్యాల నియోజకవర్గం ఇన్చార్జి భూమా బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు నంద్యాల పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా 11వ రోజు నిరాహార దీక్షలు చేపట్టారు. దీక్షలను తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ ఎన్ మంత్రి ఎండి ఫరూక్, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్, నియోజకవర్గం ఇంచార్జి భూమా బ్రహ్మానందరెడ్డిలు ప్రారభించారు.

అనంతరం వారు మాట్లాడుతూ ఎలాంటి ఆధారాలు లేకుండా, ఎఫ్ఐఆర్‌లో పేరు లేకుండా కేవలం ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడును అరెస్టు చేశారని ఆరోపించారు. ఈ దీక్షల్లో దళిత సామాజిక వర్గం నాయకులు కూర్చొని సంఘీభావం తెలిపారు. దీక్షలను భూమా బ్రహ్మానంద రెడ్డి విరమింపజేశారు.

బనగానపల్లె : పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయ సమీపంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు 'బాబుతో నేను' బాబు గారికి తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం అంటూ టీడీపీ ఎస్సి సెల్ ఆధ్వర్యంలో సామూహిక నిరాహార దీక్షలు నిర్వహించారు. మాజీ ఎంపీ టీసీ సభ్యులు గంధం హుస్సేని, ఎస్సి సెల్ నాయకులు పసుపల రమేష్, ఇల్లూరు కొత్తపేట బాలుడు, యాగంటి పల్లె సుధాకర్, తప్పేట ప్రసాద్‌లతో మరికొందరు నాయకులు దీక్షలో పాల్గొనగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బీసీ ఇందిరా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వచ్చే ఎన్నికల్లో విజయం సాధిస్తుందని పేర్కొన్నారు. అనంతరం దీక్షలో ఉన్న నాయకులకు టీడీపీ నాయకులు నిమ్మ రసం ఇచ్చి దీక్షను విరమింపజేసారు. టిడిపి వానిజశల్ జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు కృష్ణా నాయక్, పట్టణ ఉపసర్పంచ్ బురా నుద్దీన్, ఇల్లూరు కొత్తపేట మాజీ సర్పంచ్ రామిరెడ్డి, నాయకులు లాయర్ నాగేంద్ర రెడ్డి, అల్తాఫ్ హుస్సేన్, బాల నాయుడు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నందికొట్కూరు: నందికొట్కూరు పట్టణంలోని నంద్యాల పార్లమెంట్ అధ్యక్షుడు మాండ్ర శివానందరెడ్డి, నందికొట్కూరు ఇన్చార్జి గౌరు వెంకట్ రెడ్డి ఆదేశాల మేరకు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నిరసనగా పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద రిలే నిరాహార దీక్షలను శనివారం కొనసాగించారు. టిడిపి నేతలు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుపై కక్షతోనే రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఇన్చార్జ్ జయ సూర్య, భాస్కర్ రెడ్డి, మతుజావలి, లాయర్ జాకీర్ హుస్సేన్, జమీల్, రసూల్ ఖాన్, గని, నిమ్మకాయల రాజు, మద్దిలేటి, మౌలానా అబ్దుల్ సలాం, ప్రవీణ్ రగడ, తదితర నాయకులు పాల్గొన్నారు.

తాలుకా స్థాయి పోటీల్లో సత్తాచాటిన విద్యార్థులు

ప్రజాశక్తి - పాములపాడు

ఈ నెల 20, 21వ తేదీలలో నందికొట్కూరు నియోజకవర్గ స్థాయిలో జరిగిన స్కూల్ గేమ్స్‌లో పాములపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరచి నంద్యాల జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ మేరకు శనివారం నాడు పాఠశాలలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యులు కె. వెంకట సుబ్బమ్మ విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ జరుగబోవు జిల్లాస్థాయి క్రీడలలోను విజయం సాధించాలని ఆకాంక్షించారు. అథ్లెటిక్స్ రన్నింగ్‌లో 100 మీ, 200 మీ రన్నింగ్ విభాగంలో పి. మౌనిక గోల్డ్ మెడల్, 200మీ రన్నింగ్ విభాగంలో ఎం.కీర్తన సిల్వర్, 200 మీ బాలుర విభాగంలో పి. శివశంకర్ సిల్వర్ మెడల్ సాధించారని, కబడ్డీ అండర్ 17బాలుర విభాగంలో ఎన్. జగన్, అండర్ 14 బాలుర విభాగంలో కె. దిల్ రాజ్, వాలీబాల్ బాలికల విభాగంలో కీర్తన, జ్యోతి రాధిక, కబడ్డీలో శ్యామల, ఖోఖోలో మళ్ళీశ్వరిలు జిల్లా పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కె. రాజశేఖర్, పిడి గోపాల్, స్వామి శేఖర్, శ్రీనివాసులు, సుబ్బనాయక్, ఖాజా హుస్సేన్, సాయిరాం, రాంప్రసాద్, దామరేకుల రవి,విజయబాబు, రవీంద్ర నాయుడు, రామకృష్ణ,విజయలక్ష్మి, శివనాగ లక్ష్మి, శారద మనోరంజని, ద్రాక్షాయని బాయి, నాన్ టీచింగ్ స్టాఫ్ రంగారెడ్డి,మల్లిక, నాగమణి, రమణీబాయి పాల్గొన్నారు. **కొత్తపల్లి :** నందికొట్కూరు నియోజకవర్గంలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వాలీబాల్ విజేత కొత్తపల్లి పాఠశాల విద్యార్థులు మొదటి స్థానం నిలిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు మురళి నాయక్ ఆధ్వర్యంలో గెలుపొందిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. జిల్లాస్థాయిలో ఎంపికైన క్రీడాకారులు రాణించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావాలని వారు తెలిపారు. అనంతరం ఎంపికైన విద్యార్థులను పలువురు ఉపాధ్యాయ బృందం సీనియర్ క్రీడాకారులు అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం క్రీడాకారులు ఉన్నారు.

పాములపాడు : విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

కొత్తపల్లి : విద్యార్థులతో ఉపాధ్యాయ బృందం

ర్యాగింగ్ చట్టరిత్యా నేరం : జడ్జి

విద్యార్థులతో మాట్లాడుతున్న జడ్జి

ప్రజాశక్తి - ఆత్మకూర్

కళాశాల లోను బయట ప్రాంతాలలోనూ విద్యార్థుల పట్ల ర్యాగింగ్ పాల్పడితే చట్టంలో కఠిన చర్యలు ఉన్నాయని ఆత్మకూరు సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వరరావు జూనియర్ సివిల్ జడ్జి తేజ సాయి అన్నారు. శనివారం నాడు ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు ర్యాగింగ్ నిరోధక చట్టంపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తోటి విద్యార్థుల పట్ల ర్యాగింగ్ పేరుతో మానసికంగా శారీరకంగా హింసను గురిచేయడాన్ని ప్రభుత్వం వాటిని నిషేధించిందని అయినప్పటికీ విద్యార్థులు ర్యాగింగ్ చేయడం అక్కడక్కడ చోటు చేసుకుంటున్నాయన్నారు. ర్యాగింగ్ నిరోధక చట్టం ప్రకారం ర్యాగింగ్ కు పాల్పడ్డవా రు పై సంవత్సరం నుండి ఏడు సంవత్సరాల వరకు జైలు శిక్ష ఉంటుందని, కాలేజీ నుండి ఆ విద్యార్థులను పూర్తిగా బహిష్కరించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వెంకట నరసయ్య, వైస్ ప్రిన్సిపల్ పద్మావతమ్మ, సీనియర్ న్యాయవాదులు శ్రీధర్, మాణిక్యరావు, బలరాం నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఎర్రచందనం కేసులో నిందితుడి అరెస్టు

ప్రజాశక్తి - చాగలమర్రి

మండలంలోని ఓజి తండా గ్రామానికి చెందిన పాత ఎర్రచందనం కేసులోని నిందితుడు నరసింహనాయక్‌ను అదుపులోకి తీసుకున్నామని అటవీశాఖ అధికారి పెద్దన్న తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ 2019-20వ సంవత్సరంలో మండలంలోని డి. వనిపెంట సెక్షన్ పరిధిలో 5 ఎర్రచందనం దుంగలు పట్టుబడ్డాయని, అందులో ఏ2 ముద్దాయిగా ఉన్న నరసింహనాయక్‌ను శనివారం అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. తిరుపతి ఆర్ఎస్ స్పెషల్ కోర్టులో హాజరుపరిచి రిమాండుకు తరలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మొబైల్ పార్టీ డీఆర్వో నాగేంద్ర నాయక్, ఎఫ్బివో సుబాష్ మదన్ గోపాల్ , నగేష్,ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు.

అటవీ శాఖ అధికారుల అదుపులో నిందితుడు

మహారాజ శ్రీ ప్రిన్సిపల్ జూనియర్ నంద్యాల జడ్జి కోర్టు. నంద్యాల
O.S.NO. 722/2021

M. సంద్యారాణి. ...వాది

వర్సెస్

కంబపు మాధవ చినపోయినందున అతని వారసులు,
K.చంద్రావతి మరియు ఇతరులు
R4. K. సౌజన్య, వయసు. 36.సం॥, తండ్రి. లేట్ K.మాదవ,
H.no.28-816.c1, N.G.O'S.కాలనీ,
బ్రహ్మారెడ్డి టవరు దగ్గర, నంద్యాల టౌన్, నంద్యాల జిల్లా.
...ప్రతివాది

4వ ప్రతివాదికి దావా సమన్సు

పై నెంబర్ దావాయందు వాది కి 4వ ప్రతివాది అయినా నీ నుండి బాకీ మొత్తం రాగొరి 4వ ప్రతివాది అయినా నీ పైన దావా దాఖలు చేసి ఉంటున్నరు. 4వ ప్రతివాది అయిన నీకు కోర్టు ద్వారా పోస్టు ద్వారా నోటీసులు పంపినా తీసుకొనందున పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, వకీలు ద్వారా గాని 03-10-2023 వ తేదీ ఉదయం10-30 గంటలకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకుకొన వలయును లేని ఎడల మీ పరోక్ష మందు తీర్మానించుదురని తెలియజే యడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా తేదీ: 03-10-2023

గొల్ల మద్దులేటి,
వాది పరము అడ్వకేట్
నంద్యాల జిల్లా,
Cell : 9030330002.

మహారాజ శ్రీ ప్రిన్సిపల్ జూనియర్ నంద్యాల జడ్జి కోర్టు : నంద్యాల
I.A.No. 149/2021
IN
O.S.NO. 722/2021

M. సంద్యారాణి ...వాది/పిటిషనర్

వర్సెస్

కంబపు మాధవ చినపోయినందున అతని వారసులు,
K.చంద్రావతి మరియు ఇతరులు
D4 K.సౌజన్య, వయసు. 36.సం॥, తండ్రి. లేట్ K.మాదవ,
H.no.28-816.c1, N.G.O'S.కాలనీ, బ్రహ్మారెడ్డి టవరు దగ్గర,
నంద్యాల టౌన్, నంద్యాల జిల్లా.
...ప్రతివాది/రెస్పాండెంట్

4వ ప్రతివాదికి దావా నోటీసు

పై నెంబర్ దావాయందు వాది /పిటిషనర్ కు 4వ ప్రతివాది/ రెస్పాండెంట్ అయినా నీ నుండి బాకీ మొత్తం రాగొరి 4వ ప్రతివాది అయినా నీ పైన అటాచ్మెంట్ కోరి దావా దాఖలు చేసి ఉంటున్నరు. 4వ ప్రతివాది/ రెస్పాండెంట్ అయిన నీకు కోర్టు ద్వారా పోస్టు ద్వారా నోటీసులు పంపినా తీసుకొనందున పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, వకీలు ద్వారా గాని 03-10-2023 వ తేదీ ఉదయం10-30 గంటలకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకుకొన వలయును లేని ఎడల మీ పరోక్ష మందు తీర్మానించుదురని తెలియజే యడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా తేదీ: 03-10-2023

గొల్ల మద్దులేటి,
వాది/పిటిషనర్ పరము అడ్వకేట్,
నంద్యాల జిల్లా,
Cell : 9030330002.